**విలేకరులు కావలెను**
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 97003 70499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

# విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 97003 70499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శనివారం 26-04-2025 | సంపుటి : 11 | సంచిక : 96 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# వారిని వెతికి వెనక్కి పంపండి..

### అన్ని రాష్ట్రాల సీఎంలకు అమిత్ షా కీలక ఆదేశం..!




న్యూఢిల్లీ: పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత, భారత ప్రభుత్వం మరిన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకుంటోంది. దాడి జరిగిన మరుసటి రోజే, నరేంద్ర మోదీ ప్రభుత్వం పాకిస్తానీ వీసాలను నిలిపివేయడం వంటి అనేక కఠినమైన నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలో, భారతదేశానికి వచ్చిన పాకిస్తానీ ప్రజలు ఏప్రిల్ 27 లోగా దేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు. హోం మంత్రిత్వ శాఖ ఇప్పుడు మరో పెద్ద నిర్ణయం తీసుకుంది. పాకిస్తానీయులందరినీ బహిష్కరించాలని, పాకిస్తాన్‌కు సంబంధించిన అన్ని వీసాలను రద్దు చేయాలని సూచనలు జారీ చేసింది.హోం మంత్రిత్వ శాఖ వర్గాల సమాచారం ప్రకారం, ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమావేశం తర్వాత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాకిస్తాన్‌కు సంబంధించిన అన్ని వీసాలను రద్దు చేయాలని కోరారు. ఆయన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కూడా మాట్లాడారు. తమ తమ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్తానీ పౌరులందరినీ గుర్తించి, వారు త్వరగా పాకిస్తాన్‌కు తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన ముఖ్యమంత్రులను కోరారు. అధికారులతో సమావేశం తర్వాత హోంమంత్రి ఈ పెద్ద నిర్ణయం తీసుకున్నారు.పహల్గామ్ దాడి తరువాత పాకిస్తాన్‌పై కేంద్రం మరిన్ని కఠిన నిర్ణయాలకు సిద్ధమయ్యింది. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా స్వయంగా ఫోన్ చేశారు. పాకిస్తాన్ పౌరులను గుర్తించి వెనక్కి పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పాకిస్తానీయుల అన్ని వీసాలను కేంద్రం రద్దు చేసినట్లు గుర్తు చేశారు. తాత్కాలిక వీసాలను కూడా రద్దు చేశారు. దేశవ్యాప్తంగా అక్రమంగా ఉంటున్న పాక్ పౌరులను గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో పాక్ పౌరులపై పోలీసులు నజర్ పెట్టారు. పాక్ పౌరుల వివరాలు సేకరించారు. హైదరాబాద్‌లో 208 మంది పాక్ పౌరులు ఉన్నట్టు గుర్తించారు. రెండు రోజుల్లో పాక్ వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో హైఅలర్ట్ ప్రకటించి, వారిని వెనక్కి పంపేందుకు చర్యలు చేపట్టింది తెలంగాణ పోలీస్ శాఖ.గురువారం(ఏప్రిల్ 24) ముందుగా, ఏప్రిల్ 27 నుండి పాకిస్తాన్ పౌరులకు జారీ చేసిన అన్ని వీసాలను రద్దు చేస్తున్నట్లు భారతదేశం ప్రకటించింది మరియు పాకిస్తాన్‌లో నివసిస్తున్న భారతీయ పౌరులు వీలైనంత త్వరగా తమ దేశానికి తిరిగి రావాలని సూచించింది.

# ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్.. కుటుంబానికి రూ.20,000..

ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా టీడీపీ కూటమి ప్రభుత్వం పనిచేస్తోన్న సంగతి తెలిసిందే. ఎప్పటికప్పుడు ప్రజల సంక్షేమం కోసం కొత్త పథకాలను ముందుకు తీసుకోస్తోంది. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్నన పొందుతుంది. అయితే, ఈ క్రమంలోనే కూటమి సర్కార్ రేపు మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టనుంది. శ్రీకాకుళం జిల్లాలో సీఎం చంద్రబాబు రేపు 'మత్స్యకారుల సేవలో' పథకాన్ని ప్రారంభించనున్నారు. సముద్రంలో వేట విరామ సమయంలో



మత్స్యకారులకు ఆర్థిక సాయం అందించనున్నారు. ఒక్కో మత్స్యకార కుటుంబానికి రూ. 20,000 ఇవ్వనున్నారు. ఈ పథకం ద్వారా దాదాపు 1,29,178 కుటుంబాలు లబ్ది పొందనున్నాయి. ఇందుకోసం కూటమి ప్రభుత్వం రూ. 258 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలుస్తోంది.

# ఉగ్రవాదంపై పోరులో కేంద్రానికి అండగా ఉంటాం.. స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు



ఉగ్రవాదంపై పోరాటంలో కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ప్రభుత్వం అండగా నిలుస్తారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పేలా కేంద్రం తీసుకునే ఎలాంటి నిర్ణయానికైనా కట్టుబడి ఉంటామని అన్నారు. పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రదాడి తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని ముఖ్యమంత్రి అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈమేరకు తన సంఘీభావాన్ని తెలిపారు. ఉగ్రవాదులది పిరికిపంద చర్య అని, హింసను ఖండిస్తున్నామని ఆయన అన్నారు. పహల్గామ్ బాధితుల కుటుంబాలకు అండగా నిలుస్తామని తెలిపారు. భారతదేశ భద్రతను కాపాడే విషయంలో మోదీ నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.ప్రధాని నరేంద్రమోదీకి ఆహ్వానంమే 2వ తేదీన చేపట్టే రాజధాని పనుల పున:ప్రారంభానికి ప్రధాని నరేంద్రమోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. అమరావతిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానికి వివరించారు. దీనిపై స్పందించిన ప్రధాని మోదీ.. రాజధాని నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు చేశారు. అమరావతిలో పచ్చదనం పెంచేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం మియావాకి విధానాన్ని అమలు చేయాలని సూచించారు. పనులు పున:ప్రారంభించే కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రధానమంత్రి అంగీకారం తెలిపారు. మరోవైపు పోలవరం ప్రాజెక్ట నిర్మాణ పురోగతిని, ఆర్ఐఎన్ఎల్ గురించి ప్రధానికి సీఎం వివరించారు.ఎస్సీ వర్గీకరణకు కేంద్రం ఆమోదం తెలిపినందుకు ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్‌టీపీసీ, ఆర్సెలర్ మిటల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు మద్దతు, అలాగే బీపీసీఎల్ రిఫైనరీ మంజూరు విషయంలోనూ ప్రధానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆరామ్‌కో భాగస్వామ్యాన్ని ఖరారు చేయడంతో అదనపు ప్రయోజనం కలుగు తుందన్నారు. ఈసారి రాష్ట్ర పర్యటనలో శ్రీశైలం కూడా సందర్శించాలని నరేంద్రమోదీని చంద్రబాబు కోరారు.

# కస్తూరిరంగన్ మృతిపట్ల సీఎం చంద్రబాబు, లోకేష్ సంతాపం



అమరావతి, ఏప్రిల్ 25: ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ కె.కస్తూరి రంగన్ మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందిస్తూ.. డాక్టర్ కె.కస్తూరి రంగన్ ఒక అసాధారణమైన శాస్త్రవేత్త అని కొనియాడారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చైర్మన్‌గా, తొమ్మిది సంవత్సరాల పాటు భారతదేశం యొక్క అంతరిక్ష కార్యక్రమాలను విజయవంతంగా నడిపించారని అన్నారు. అంతరిక్ష శాస్త్రం కంటే మించి ఆయన సేవలు విస్తరించాయన్నారు.ఒక విద్యావేత్తగా, జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ) 2020ను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. భారతదేశంలోని విద్యా భవిష్యత్తును ఒక రూపు ఇచ్చారని చెప్పుకొచ్చారు. అత్యున్నత పురస్కారమైన పద్మ విభూషణ్ పురస్కారం ఆయనకు లభించిందన్నారు. భారతదేశపు అత్యంత ప్రతిష్టాత్మకమైన అంతరిక్ష- ఆధారిత హై ఎనర్జీ ఆస్ట్రానమీ ఒబ్జర్వేటరీని కస్తూరి రంగన్ ఆధ్వర్యంలో ముందుకు తీసుకు వెళ్లారని అన్నారు. ఇది ఆయన నాయకత్వంలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. ఆయన మరణం దేశానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి లభించాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహోద్యోగులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.ఇస్రో మాజీ ఛైర్మన్ కె.కస్తూరి రంగన్ (84) కన్ను మూశారన్న వార్త తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని మంత్రి నారా లోకేష్ అన్నారు. భారత అంతరిక్ష పరిశోధనా రంగంలో విశేష సేవలు అందించిన కస్తూరి రంగన్ మృతి దేశానికి తీరనిలోటన్నారు.

# పిఠాపురంలో వందపడకల ఆస్పత్రికి పవన్ శంకుస్థాపన



కాకినాడ,ఏప్రిల్25:పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఏపీ ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ పడం అని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు చేస్తే యాక్షన్ తీసుకుంటాం అని పేర్కొన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. ఇక, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి సారథ్యంలో పిఠాపురం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుంది అని డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేశాం.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నాం అని వెల్లడించారు.

# ఢిల్లీ మేయర్ పీఠం బీజేపీ కైవసం..

### రాజా ఇక్బాల్ సింగ్ గెలుపు

న్యూఢిల్లీ: దాదాపు రెండేళ్ల తర్వాత మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ తిరిగి బీజేపీ కైవసం అయింది. ఎంసీడీ కొత్త మేయర్‌గా బీజేపీ నేత రాజా ఇక్బాల్ సింగ్ శుక్రవారంనాడు ఎన్నికయ్యారు. సింగ్‌కు 133 ఓట్లు రాగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 8 ఓట్లు వచ్చాయి. ఒక ఓటు చెల్లలేదు. మొత్తం 142 ఓట్లు పోలయ్యారు. ఆప్ ఈ ఎన్నికలను బహిష్కరించింది.బీజేపీ అభ్యర్థి జై భగవాన్ యాదవ్ డిప్యూటీ మేయర్‌గా శుక్రవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి అరిబా ఆసిఫ్



ఖాన్ తన నామినేషన్ ఉపసంహరించుకోవడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. డిప్యూటీ మేయర్ పోస్టుకు బీజేపీ తమ అభ్యర్థిగా బేగంపూర్ వార్డుకు చెందిన యాదవ్‌ను నామినేట్ చేసింది.కాగా, ఇంతకు ముందు మేయర్ పోస్ట్ ఆప్ చేతిలో ఉంది. మూడు ఓట్ల తేడాతో ఆప్ మేయర్ అభ్యర్థిగా మహేష్ కుమార్ ఖించి 2024 నవంబర్‌లో ఎన్నికయ్యారు. విడివిడిగా ఉన్న ఈస్ట్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఈడీఎంసీ) నార్త్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎన్‌డీఎంసీ), సౌత్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎస్‌డీఎంసీ)ను 2022 మే 22న మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ పేరుతో విలీనం చేశారు.

# వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంలో వాదనలు వినిపించిన కేంద్రం

కొత్త వక్ఫ్ చట్టాల అమలుపై పాక్షికంగా లేదా పూర్తిగా స్టే విధించడాన్ని తాము వ్యతిరేకిస్తామని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తేల్చిచెప్పింది. మోదీ సర్కారు కొత్తగా తెచ్చిన వక్ఫ్ సవరణ చట్టంపై అత్యున్నత న్యాయస్థానంలో ఇవాళ వాదనలు వాడి వేడిగా జరిగాయి. ఇప్పటికే పలు పార్టీలు, ముస్లిం సంఘాలు వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా వేసిన పిటిషన్లను సుప్రీం కోర్టు విచారిస్తున్న సందర్భంలో కేంద్రం తమ స్టాండ్‌ను సుప్రీం కోర్టుకు నివేదించింది.కోర్టులకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చట్టబద్ధమైన నిబంధనలను నిలిపివేసే అధికారం లేదని కేంద్రం సుప్రీం కోర్టుకు తెలియచెప్పే ప్రయత్నం చేసింది. "పార్లమెంట్ చేసిన చట్టాలకు రాజ్యాంగబద్ధత ఉంది. కోర్టు మధ్యంతర స్టే అధికారాల సమతుల్యత దీనికి విరుద్ధం'' అని కోర్టుకు




తెలిపింది.ముస్లింయేతర సభ్యులు కేంద్ర వక్ఫ్ కౌన్సిల్ మరియు రాష్ట్ర-నిర్దిష్ట వక్ఫ్ బోర్డులలో భాగంగా ఉండాలని, కనీసం ఐదు సంవత్సరాల పాటు ముస్లింలుగా ఉన్నవాళ్లు మాత్రమే వక్ఫ్ విరాళాలు ఇవ్వవచ్చు అనే నియమాలు ఉన్న కొత్త చట్టాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు ఇవాళ విచారిస్తోంది. కాగా, కొత్తగా తెచ్చిన సవరణ చట్టం ముస్లింల బహుళ ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తోందని పిటిషనర్లు కోర్టులో వాదించారు.

# హై అలర్ట్..

### హైదరాబాద్‌లో కట్టుదిట్టమైన భద్రత

హైదరాబాద్, ఏప్రిల్ 25: భాగ్యనగరంలో హై అలర్ట్ కొనసాగుతోంది. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో హైదరాబాద్‌లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. పాతబస్తీలోని చార్మినార్ వద్ద లా అండ్ ఆర్డర్ పోలీసులతో పాటు రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో భద్రతను పర్యవేక్షిస్తున్నారు. నల్ల రిబ్బన్లు ధరించి ప్రార్థనలకు హాజరవ్వాలని ముస్లింలకు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ పిలుపునిచ్చారు. మరికాసేపట్లో చార్మినార్ మక్కా మసీద్ వద్ద ముస్లింల ప్రార్థనలు ప్రారంభంకానున్నాయి. ఈక్రమంలో చార్మినార్ వద్ద భద్రతను సౌత్ జోన్ డిసిపి స్నేహ మిశ్రా పర్యవేక్షిస్తున్నారు.మరోవైపు.. పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను అంతమొందించాలంటూ డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ ఉగ్రదాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు న్యాయం చేయాలంటూ దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో నిరసనలు చేపడుతున్నాయి. అలాగే హైదరాబాద్‌లోని బేగంబజార్లోని వ్యాపారస్తులు నిరసన చేపట్టారు. పహెల్గామ్ టెర్రరిస్ట్ దాడికి నిరసనగా మధ్యాహ్నం వరకు బేగంబజార్ బంద్‌కు బేగంబజార్ వ్యాపారస్తులు పిలుపునిచ్చారు.

# సంపాదకీయం

శనివారం 26-04-2025

## పీఓకే విలీనమే పరిష్కారమా...

పహల్గామ్ లో ఉగ్రదాడితో అందాల కశ్మీరం... అల్లకల్లోలంగా మారింది. ఉగ్రతూటాకు ఆ ప్రాంతం అల్లాడిపోయింది. ముష్కరుల రాక్షసకాండకు 26 మంది అమాయకులు బలయ్యారు. దీంతో భారత్, పాక్ మధ్య వివాదం మరింత ముదిరింది. భారత్ సరిహద్దుల్లో ఆయుధాలు సిద్ధం చేసుకుంటూనే... పాక్‌కు వెన్నులో వణుకుపుట్టేలా కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఖరాకండిగా పాక్‌తో దౌత్య సంబంధాలు తెంచేసుకుంది.పహల్గామ్ ఉగ్రదాడిని అమెరికా, రష్యా, చైనా, శ్రీలంక, ఇటలీ, ఇజ్రాయెల్, ఫ్రాన్స్, జర్మనీ సహా పలుదేశాలు ఖండించాయి. ఉగ్రవాదుల ఏరివేతకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశాలపై పోరాటంలో మద్దతుగా ఉంటామని ప్రకటించాయి. దీంతో ప్రపంచదేశాల సపోర్టుతో పాక్‌ను భారత్ ఒంటరిని చేసేందుకు ప్లాన్ రెడీ చేస్తోంది.ఇటు జీ20 దేశాల రాయబారులతోనూ భారత విదేశాంగ శాఖ భేటీ అయ్యింది. దౌత్యవేత్తలకు పహల్గామ్ ఉగ్రదాడి గురించి కళ్లకు కట్టినట్లు వివరించారు భారత విదేశాంగ అధికారులు. ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ ప్రోత్సహిస్తున్న తీరును? భారత్‌పై పాక్ పదేపదే కవ్వింపులకు దిగుతున్న పరిణామాలను దౌత్యవేత్తలకు తెలియజేశారు. పాక్ కుట్రలను ఇటు అఖిలపక్ష సమావేశంలోనూ వివరించింది కేంద్రం. రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాక్ తీరుపై అన్నిపార్టీలు కన్నెర్ర చేశాయి. పాక్ విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా స్వాగతిస్తామంటూ కాంగ్రెస్ అగ్రనేతలు సైతం మద్దతిచ్చారు.పాక్ ఆక్రమిత కశ్మీర్ విలీనం' భారత్‌లో రాజకీయంగా, భద్రతపరంగా అత్యంత చర్చనీయమైన అంశం. ఈ విషయంపై భారత్‌లో ప్రభుత్వ విధానాలూ, ప్రజల భావోద్వేగాలూ గట్టి స్థాయిలో ఉన్నాయి. పహల్గామ్ ఉగ్రదాడితో మరోసారి పీఓకే విలీనంపై జోరుగా చర్చ జరుగుతోంది. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల దుశ్చర్యకు 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన దేశం మొత్తాన్నిగ్భ్రాంతికి గురిచేస్తోంది. అయితే, ఈ దాడిని పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్ తిరిగి స్వాధీనం చేసుకోడానికి మార్గం సుగమం చేసిందా? పాకిస్థాన్‌తో పూర్తిస్థాయి యుద్ధం జరిగి త్వరలోనే పీఓకే విలీనం అవుతుందా? దాయాది పాకిస్థాన్ కుట్రలకు అడ్డుకట్ట పడుతుందా? అంటే అవుననే సమాధానం వస్తోంది. ఈ దిశగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేయబోతుందని చెబుతున్నారు.ఇదే సమయంలో తాజాగా, ప్రముఖ జ్యోతిషుడు ఏడాది కిందట చెప్పిన జోస్యం ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. పహల్గామ్ దాడి పీఓకేలోని చాలా భూభాగాన్ని భారత సైన్యం స్వాధీనం చేసుకోడానికి కీలక అవకాశం కల్పించిందని, ఈ విషయంలో ఆర్మీ విజయం సాధిస్తుందంటూ రుద్ర కరణ్ ప్రతాప్ అనే జ్యోతిషుడు అంచనా వేశారు. గతంలో ఈయన చెప్పిన జోస్యాలు ఫలించడంతో దీనిపై నమ్మకం పెరిగింది. వాస్తవానికి గతేడాది ఏప్రిల్ మొదటి వారంలోనే ఈ జ్యోతిషుడు.. ప్రధాని మోదీ, పీఓకే స్వాధీనం గురించి జాతకం చెప్పడం విశేషం.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం కుజ మహదశలోకి ప్రవేశించారని, మూడోసారి ఆయన పదవిలోకి వచ్చి.. దేశ భూభాగానికి సంబంధించిన వివాదాలపై దృష్టిసారించి సత్ఫలితాలు సాధిస్తారన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఏప్రిల్ 2025 నుంచి సెప్టెంబరు 2025 మధ్య భారత్‌లో విలీనం అవుతుందని 2024 ఏప్రిల్ 6న ట్వీట్ చేశారు. దీనికి ప్రత్యేక క్రెడిట్ లేదా గుర్తింపు అవసరం లేదంటూ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది.తాజాగా, పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం అప్పట్లో తాను పెట్టిన పోస్ట్‌ను జ్యోతిషుడు రీపోస్ట్ చేస్తూ.. "ఏప్రిల్ 22, 2025 నాటి సంఘటనలు ఒక కీలకమైన క్షణాన్ని సూచిస్తాయి.. పహల్గామ్‌లో జరిగిన ఒక దారుణమైన, పిరికిపంద ఉగ్రవాద దాడి రెండు దేశాల మధ్య ఉద్రిక్తతను రేకెత్తిస్తుంది..ఈ సమయంలో పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లోని గణనీయమైన భాగాన్ని భారత సైన్యం తిరిగి స్వాధీనం చేసుకుంటుంది" అని ట్వీట్ చేశారు.దేశ విభజన అనంతరం 1947లో పాకిస్థాన్ ఆక్రమించుకున్న కశ్మీర్‌లోకి కొంత భూభాగమే పీఓకే. దీనిని అధికారికంగా తమ భూభాగంగా భారత్ భావిస్తుంది. సంవిధాన పరంగా జమ్మూ కశ్మీర్ రాష్ట్రం మొత్తం భారత్‌లో భాగమే. పీఓకేను స్వాధీనం తిరిగి స్వాధీనం చేసుకోవడమే లక్ష్యమని భారత పార్లమెంటు 1994లో ఏకగ్రీవంగా తీర్మానించింది కూడా.అయితే, విలీనం అంత ఆషామాషీ కాదు. పాకిస్థాన్ అధీనంలో ఉన్న పీఓకేలో పాక్ సైన్యం ఆధిపత్యం చెలాయిస్తోంది. ఇటీవల అక్కడ హమాస్ నేతల పర్యటన, ఉగ్రవాద శిబిరాల ఉనికిపై భారత్‌కు ఆగ్రహాన్ని కలిగించాయి. ఉగ్రదాడుల నేపథ్యంలో ఖనీఐపై కేంద్రం మరింత దృష్టి పెట్టే అవకాశాలు ఉన్నాయి.రాజకీయ–దౌత్యపరంగా: అంతర్జాతీయంగా పాక్‌పై ఒత్తిడి తెచ్చి, దానిని భారత్‌కు తిరిగి అప్పగించే మార్గం (కానీ ఇది చాలా కష్టం).రక్షణ చర్య: తిరిగి స్వాధీనం చేసుకోవడం.

# విద్యాలక్ష్మి– విద్యా రుణం

### మీ విద్యాభిలాష సఫలం చేయుటకు
### సంస్థ అధ్యక్షులు, దామోదర్ రెడ్డి

నందికొట్కూరు(విజయ సారథి):బ్రాహ్మణ కోట్కూరు గ్రామం లో శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ,సొసైటీ ఫర్ రూరల్ ఎకో డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో ,డిపాజిటర్ అండ్ అంక్షైమేడ్ ,అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సదస్సుకు సంస్థ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ పి. సంఘమిత్ర, కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ ,కే. పుష్ప కుమార్ ,రిసోర్స్ పర్సన్ కొమ్ము పాలెం శ్రీనివాస్, వెంకటేశ్వర్లు ,వి.వో. ఏ. శంకర ఆచారి, పుష్పవతి ,పాల్గొన్నారు. దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక అక్షరాస్యత, స్వయ సహాయక, సంఘాలకు, సెక్యూరిటీ నిబంధనలు ,పొదుపు ఖాతాలపై నియమ నిబంధనలు, 10 సంవత్సరాల వరకు మర్చిపోయిన డిపాజిట్ లపై తిరుగు ఏ విధంగా పొందాలి, ఆర్థిక ప్రణాళికను ఎలా రూపొందించుకోవాలి ,ఖర్చులు ఎలా తగ్గించుకోవాలి ,పొదుపు ఎలా చేయాలి ,ఇన్సూరెన్స్ అనేది జీవితంలో ఒక భాగం కావాలని, అన్ని బ్యాంకీల్లో అనేక ఇన్సూరెన్స్ పాలసీలు ఏర్పాటు చేయడం ,పోస్ట్ ఆఫీస్ లో కూడా వాటిని ఏర్పాటు చేయడం, ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్నాయని ,ఈ విషయాలను ఖాతాదారులు, ఆర్థిక పెట్టుబడుదారులు, గుర్తించాలని తెలిపారు . బ్యాంకు మేనేజర్ సంఘమిత్ర, పుష్ప కుమార్ మాట్లాడుతూ, స్కిల్ డెవలప్మెంట్, స్కిల్ ట్రైనింగ్స్ వల్ల ,ఎక్కువగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని, ఎలక్ట్రిషన్ ,సెల్ఫోన్ రిపేరింగ్ ,టీవీ రిపేరి, టైలరింగ్ . మొదలగు 64 రకాల ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తూ, శిక్షణ తరగతులను నిర్వహించి ,వారి ఆర్థికంగా తోడుపడడానికి బ్యాంకులతో అనుసంధానంగా మాట్లాడుతూ, లోన్లు ఇప్పించడం మరి ఆర్థికంగా తోడ్పడే ట్రైనింగ్లు ఏర్పాటు చేస్తు మీకు ఉపయోగపడుతున్న విషయాలను గుర్తించాలని చెప్పారు. రిసోర్స్ పర్సన్స్ కొమ్ముపాలెం శ్రీనివాస్, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్య రుణాల ప్రాచుర్యం ప్రతి సంవత్సరము పెరుగుతుంది. అధిక సంఖ్యలో విద్యార్థులు, వారి ఉన్నత విద్య కై , విద్య రుణం తీసుకోవాలని ఎంచుకుంటున్నారు. విద్యార్థుల యొక్క ప్రాచుర్యం గుర్తించి, దీనిపై సమాచారమే గాక, అనేక బ్యాంకులకు ఒకే దరఖాస్తు ప్రక్రియను అందించడానికి ,ఒక పోర్టల్ ను ప్రారంభించబడినది. నమోదు, ఒకే దరఖాస్తు నింపుట, అనేక బ్యాంకులకు దరఖాస్తు చేయుట,. విద్యాలక్ష్మి,విద్య రుణాలు కావాలనుకునే విద్యార్థుల ప్రయోజనాల కొరకు, ప్రారంభించబడిన వెబ్– పోర్టల్, వివిధ బ్యాంకుల విద్య రుణ పథకాలపై సమాచారం తెలిపే ఏక గవాక్ష సింగిల్ విండో, ఎలక్ట్రానిక్ వేదిక ఈ పోర్టల్ ఇచ్చిన ఉమ్మడి దరఖాస్తు ఫారం ద్వారా అనేక బ్యాంకులకు, ఒకేసారి దరఖాస్తు చేయవచ్చు .ఈ పోర్టల్ ద్వారా, విద్యార్థులు ఎప్పుడైనా, ఎక్కడినుండి అయినా




దరఖాస్తు చేయవచ్చు, వారి దరఖాస్తు స్థితి కనుగొనవచ్చు. విద్యా రుణం సౌకర్యం కలిగించడానికి ఈ పోర్టల్లందు 40 బ్యాంకులు నమోదు చేసుకున్నాయి. ఈ పోర్టల్ వినియోగించుకుని, ఇప్పటికీ లక్షకు పైగా విద్యార్థులు ప్రయోజనం పొందారు. విద్యా రుణం పై ముఖ్య వివరణ:, ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ రూపొందించిన మోడల్ విద్యా రుణ పథకం 2015 ప్రకారం గరిష్ట పరిమితి భారతదేశంలో ఉన్నత విద్యకు 10 లక్షలు విదేశా విద్యకు 20 లక్షలు 4 లక్షల వరకు ఎటువంటి మార్చిన సెక్యూరిటీ అవసరం లేదు అన్ని వర్గాల రుణాలు 15 సంవత్సరాలు నెలవారి సమావాదాలలో తిరిగి చెల్లించవచ్చు ఉన్నత విద్య పూర్తి అయ్యి ఒక సంవత్సరం విరామం తర్వాత తిరిగి చెల్లింపు మొదలవుతుంది. ఇది ఖాతాదారులు గుర్తించాలి.

# సీబీఎన్ బ్రాండ్‌తో ఉక్కు రంగంలో పెట్టుబడులు..

**రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి భరత్.**
**ముంబైలోని ఇండియా స్టీల్ 2025 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న టి.జి భరత్ బృందం**
**మంత్రి టి.జి భరత్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం**
**రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అపార అవకాశాలను వివరించిన మంత్రి టి.జి భరత్.**

ముంబై/కర్నూలు(విజయ సారథి):ఉక్కు రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్‌లో మంచి అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. భారత ఉక్కు మంత్రిత్వ శాఖ మరియు ఫిక్కి ఆధ్వర్యంలో ముంబైలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఇండియా స్టీల్ 2025 పేరుతో ఉక్కు రంగంపై 6వ అంతర్జాతీయ ప్రదర్శన – సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టి.జి భరత్ బృందం పాల్గొనింది. ఈ ఎగ్జిబిషన్‌లో పాల్గొనేందుకు దేశ, విదేశాల నుండి పెద్ద పెద్ద స్టీల్ కంపెనీల ప్రతినిధులు వచ్చారు. ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.ఎగ్జిబిషన్‌లో భాగంగా రాష్ట్ర మంత్రి టి.జి భరత్ అధ్యక్షతన సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్ – అపార అవకాశాలు పేరుతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర భారీ పరిశ్రమలు ఒ ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సంజయ్ రాయ్, ఏపీ పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఈవై మాడరేటర్ వినాయక్ విపుల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీల ప్రతినిధులతో మంత్రి టి.జి భరత్ ముఖాముఖిగా మాట్లాడారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అపార అవకాశాలపై వారితో సుదీర్ఘంగా చర్చించారు. అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు దూరదృష్టితో హైదరాబాద్ ఇప్పుడు మహానగరంగా అభివృద్ధి చెందిన విషయాన్ని పెట్టుబడిదారులతో పంచుకున్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు కంకణం కట్టుకున్నారని పేర్కొన్నారు. కేవలం సీబీఎన్ బ్రాండ్‌తోనే ఏపీకి పెట్టుబడిదారులు తరలివస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లోనే ఎనిమిదిన్నర లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని వివరించారు. విజన్ 2029, స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలు పెట్టుకొని సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు పెట్టుబడిదారులు ముందుకు రావాలని కోరారు. అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి మండలంలో రెండు దశల్లో రూ.1,47,162 కోట్ల వ్యయంతో ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా మేనేజ్‌మెంట్ సంవత్సరానికి మొత్తం 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తుందని వివరించారు. కాన్ఫరెన్స్ అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ




దేశ, విదేశీ కంపెనీల ప్రతినిధులు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలిపారు. పెట్టుబడిదారుల ప్రశ్నలన్నింటికీ తాము సమాధానమిచ్చి వారి సందేహాలన్నీ నివృత్తి చేసినట్లు పేర్కొన్నారు. వీరితో నిరంతరం మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తామని చెప్పారు.

# నందీశ్వరస్వామికి విశేషపూజ



శ్రీశైలం(విజయ సారథి): శుక్రవారం ఉదయానికి త్రయోదశి ఘడియలు రావడంతో లోక కల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది.ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలను జరిపించబడుతున్నాయి.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది.వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# కిర్లంపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం




కిర్లంపూడి(విజయ సారథి): కాకినాడ జిల్లా కిర్లంపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం మధ్యాహ్నం కిర్లంపూడి ఎంపీపీ తోట రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా వివిధ శాఖల అధికారులు తమ యొక్క నివేదికను చదివి వినిపించారు. అనంతరం గోనడ ఎంపీటీసీలు అల్లు శివరామకృష్ణ కిర్లంపూడి ఇరిగేషన్ ఇంచార్జి ఏఈ శ్రీనివాసరావు మధ్య ఇరిగేషన్ కాలువల గుండా ఉన్న ఆక్రమణలపై వాడి వేడి చర్చ జరిగింది దీనిపై వెంటనే ఆక్రమణ లు తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ఎంపీటీసీ పట్టుబట్టారు. దీనిపై ఏ ఈ మాట్లాడుతూ ఉన్నతాధికారులకు తెలియ చేస్తామన్నారు. అనంతరం పెద్దాపురం ఆర్ అండ్ బి ఏఈ సత్య ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యంగా గెద్దనాపల్లి గ్రామం నుండి బూరుగుపూడి గ్రామం వరకు ఉన్న రోడ్డు వెడల్పు చేసే ప్రక్రియ ను ప్రతిపాదనలు పంపమని అన్నారు. అనంతరం పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని మండలం అన్ని గ్రామాల సర్పంచులకు ఎంపీపీ తోట రవి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ బి. హరికృష్ణ, తాసిల్దార్ చిరంజీవి, ఎంఈఓ జోసెఫ్, వివిధ శాఖల అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఊయల సేవ

శ్రీశైలం(విజయ సారథి):పౌర్ణమి సందర్భంగా దేవస్థానం శుక్రవారం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవను నిర్వహించనున్నది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయల సేవ జరిపించబడుతోంది.కాగా లక్షకుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించబడుతుంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది.ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామి అమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చన జరిపించబడుతాయి.పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

# కిర్లంపూడి మండలం భారతీయ జనతా పార్టీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం



కాకినాడ(విజయసారథి): కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం బీజేపీ అధ్యక్షుడు శరకణం రాజబాబు అధ్యక్షతన శుక్రవారం కిర్లంపూడి లో జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీదాట్ల కృష్ణవర్మ ముఖ్య అతిథిగా కిర్లంపూడి లో బీజేపీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. ప్రధాన కార్యదర్శులుగా ఐ.వి.వి సత్యనారాయణ మూర్తి, కంతా కాశీ విశ్వనాథ్, ఉపాధ్యక్షులుగా ఈసారపు శివబాబు, కె.శ్రీను, బి.కాశీ, పెదకాపు, కార్యదర్శులుగా శ్రీమతి మంగతాయారు,పి.నాగేశ్వరరావు,సత్యనారాయణ, వెంకటెష్, కోశాధికారిగా పి.లోవరాజు తదితరులు ప్రమాణ స్వీకారం చేసారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణవర్మ మాట్లాడుతూ మండలంలో బీజేపీ అభివృద్ధికి కార్యవర్గ సభ్యులందరూ కృషి చేయాలనిఎన్డీయే ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసకువెళ్ళాలని దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా పార్టీ కార్యవర్గం లో కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూమృతులకు నివాళులు అర్పించారు. భారత ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలియచేస్తూ కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది.

# అంకాళమ్మ వారికి విశేష పూజలు

శ్రీశైలం(విజయ సారథి):లోక కల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి శుక్రవారం ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది.ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మవారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి.కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది.ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది.కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది.చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి,సర్పంలో చుట్టబడిన ఢమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేష అభిషేకం అర్చన ను నిర్వహించబడ్డాయి.

# అఘోరి అరెస్ట్... విచారణ... హై డ్రామా..


మెదక్, ఏప్రిల్ 25, ఘోరీ.. తెలుగు రాష్ట్రాల్లో కొన్నాళ్లుగా హల్‌చల్ చేస్తోంది. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన యువకుడు శ్రీనివాస్ అఘోరీగా మారినట్లు ప్రచారం చేసుకుంటున్నాడు. శ్మశానంలో పూజలు, రోడ్లపై హల్‌చల్ చేస్తూ.. పోలీసులను, సామాన్యులను ఇబ్బంది పెడుతున్నాడు. ఇటీవల ఓ యువతిని పెళ్లి చేసుకున్నాడు. అఘోరీపై పోలీసులకు ఫిర్యాదులు అందడంతో అరెస్టు చేశారు. అతడిని జైలుకు తరలించే క్రమంలో నిర్వహించిన వైద్య పరీక్షల్లో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి.తెలుగు రాష్ట్రాల్లో కొన్నాళ్లుగా హల్‌చల్ చేస్తున్న అఘోరీ తెలంగాణలోని కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన వ్యక్తి. అతడి వయసు 27 ఏళ్లు. కేదార్‌నాథ్‌లో సాధువుగా జీవిస్తున్నాడు. అతను తన కలలో 'అర్ధనారీశ్వర' రూపాన్ని చూసినట్లు పేర్కొన్నాడు, దీని స్ఫూర్తితో లింగ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకోవాలని నిర్ణయించాడు. ఈ ప్రక్రియ రెండు దశల్లో జరిగినట్లు వైద్యులు గుర్తించారు.చెన్నైలో మొదటి శస్త్రచికిత్స..మొదటి దశలో, అతని శరీరం నుంచి కొన్ని పురుష అవయవాలు (పురుష జననేంద్రియాలు) తొలగించబడ్డాయి. ఈ శస్త్రచికిత్స తర్వాత అతను ఇండోర్‌కు తిరిగి వచ్చి, తన ఆధార్ కార్డు, పాన్ కార్డు వంటి అధికారిక పత్రాలను నవీకరించాడు.జూన్ 28, 2024న, ఇండోర్‌లోని భండారీ హాస్పిటల్‌లో డాక్టర్ అశ్విన్ దాస్ (ప్లాస్టిక్, కాస్మెటిక్, రీకన్‌స్ట్రక్టివ్ సర్జన్) నేతృత్వంలో ఐదు గంటల పాటు జరిగిన శస్త్రచికిత్సలో అతను పురుషుడి నుంచి స్త్రీగా పూర్తిగా మార్పిడి చెందాడు. ఈ శస్త్రచికిత్స విజయవంతమైనట్లు వైద్యులు ప్రకటించారు. అయితే, వైద్యులు అతను 'అర్ధనారీశ్వర' రూపాన్ని సాధించినట్లు పేర్కొన్న ఊహాగానాలను ఖండించారు, ఇది కేవలం లింగ మార్పిడి శస్త్రచికిత్స అని స్పష్టం చేశారు.అఘోరీలు శైవ సంప్రదాయంలో భాగమైన సాధువులు, వారు సాంప్రదాయిక సామాజిక నిబంధనలను తిరస్కరించి, ఆధ్యాత్మిక మోక్షం కోసం తీవ్రమైన సాధనలు చేస్తారు. అఘోరీ సంస్కృతిలో 'అర్ధనారీశ్వర' ఒక పవిత్ర భావన, ఇది పురుష, స్త్రీ శక్తుల సమన్వయాన్ని సూచిస్తుంది. ఈ సాధువు తన లింగ మార్పిడిని ఈ ఆధ్యాత్మిక ఆదర్శంతో ముడిపెట్టినప్పటికీ, ఇది అఘోరీ సంప్రదాయంలో సాధారణ ఆచారం కాదు. అఘోరీలు సాధారణంగా శారీరక మార్పుల కంటే మానసిక, ఆధ్యాత్మిక సాధనలపై దృష్టి పెడతారు.లింగ మార్పిడి శస్త్రచికిత్స లేదా జెండర్ అఫర్మేషన్ సర్జరీ, ఒక వ్యక్తి యొక్క శారీరక లక్షణాలను వారి లింగ గుర్తింపుకు అనుగుణంగా మార్చే వైద్య ప్రక్రియ. ఈ సాధువు విషయంలో, అతను పురుషుడి నుంచి స్త్రీగా మారేందుకు శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఈ ప్రక్రియలో సాధారణంగా ఈ క్రింది దశలు ఉంటాయి.వైద్య పరీక్షలు: శస్త్రచికిత్సకు



ముందు, రోగి యొక్క శారీరక, మానసిక ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి హార్మోన్ స్థాయిలు, రక్త పరీక్షలు, మానసిక సంప్రదింపులు నిర్వహించబడతాయి. జెండర్ డిస్ఫోరియా (లింగ గుర్తింపు వల్ల కలిగే మానసిక ఒత్తిడి) నిర్ధారణ కీలకం.హార్మోన్ థెరపీ: ఈస్ట్రోజన్, ప్రొజెస్టెరోన్ వంటి హార్మోన్లను నిర్వహించడం ద్వారా స్త్రీ లక్షణాలను పెంపొందించడం. ఈ సాధువు హార్మోన్ థెరపీ తీసుకున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి.జైలులో హైడ్రామా..ఇదిలా ఉంటే.. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన అఘోరీ శ్రీనివాస్, శ్రీవర్షిణీ కేసు జైలు వరకూ వివాదాస్పదంగా మారింది. మోసం కేసులో అరెస్టయిన అఘోరీ, జైలులో తన భార్య వర్షిణీని తన వద్దే ఉంచాలని రచ్చ చేయడం, ట్రాన్స్‌జెండర్ గుర్తింపు వల్ల జైలు అధికారులు ఎదుర్కొన్న సమస్యలు ఈ కేసును మరింత ఆసక్తికరంగా మార్చాయి.అఘోరీ శ్రీనివాస్, ఒక మహిళా నిర్మాతను పూజల పేరుతో రూ.10 లక్షలు తీసుకుని మోసం చేసిన ఆరోపణలతో మోకిలా పోలీసులచే అరెస్టయ్యాడు. ఫిర్యాదు ఆధారంగా, పోలీసులు అతన్ని ఉత్తరప్రదేశ్‌లో అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌కు తరలించారు. రెండు గంటల పాటు విచారణ తర్వాత, అతన్ని చేవెళ్ల కోర్టులో హాజరు చేయగా, న్యాయమూర్తి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు.సంగారెడ్డి జిల్లాలోని కంది సబ్ జైలుకు తరలించినప్పుడు అఘోరీ శ్రీనివాస్ అరుపులు, కేకలతో హైడ్రామా సృష్టించాడు. తన భార్య శ్రీవర్షిణీని తనతోనే ఉంచాలని, ఆమె లేకుండా తాను ఉండలేనని గట్టిగా అరిచాడు. అతని ప్రవర్తనతో జైలు సిబ్బంది, పోలీసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అఘోరీ తన భార్యతో ఒకే బ్యారక్‌లో ఉండాలని డిమాండ్ చేయడం వివాదానికి కారణమైంది.రిమాండ్ ప్రక్రియలో భాగంగా అఘోరీని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించగా, వైద్యులు అతన్ని ట్రాన్స్‌జెండర్‌గా గుర్తించారు. ఈ గుర్తింపు కారణంగా కంది సబ్ జైలు అధికారులు అతన్ని జైలులోకి అనుమతించడానికి నిరాకరించారు. అఘోరీని మహిళా ఖైదీల బ్యారక్‌లో ఉంచాలా, పురుష ఖైదీల బ్యారక్‌లో ఉంచాలా అనే సందిగ్ధంతో జైలు అధికారులు పోలీసులకు తిరిగి అప్పగించారు. మరోసారి లింగ నిర్ధారణ పరీక్షల తర్వాత, కోర్టు సూచనల మేరకు అఘోరీని చంచల్‌గూడ జైలుకు తరలించారు. అఘోరీతో పాటు అరెస్టయిన శ్రీవర్షిణీ, తన తల్లిదండ్రులతో వెళ్లేందుకు నిరాకరించింది. దీంతో ఆమెను హైదర్‌షాకోట్‌లోని కస్తూర్బా గాంధీ హోంకు తరలించారు. వర్షిణీని తనతో జైలులో ఉంచాలని అఘోరీ చేసిన డిమాండ్ పోలీసులకు సవాలుగా మారింది. వర్షిణీ కుటుంబం, ఆమెను అఘోరీ మాయమాటలతో బలవంతంగా పెళ్లి చేసుకున్నాడని ఆరోపిస్తోంది, ఇది ఈ కేసుకు మరో కోణాన్ని జోడించింది.అఘోరీ రచ్చ మధ్యలో, పోలీసులు సహనంతో వ్యవహరించారు. అఘోరీ తన భార్యతో కలిసి విచారణలో సహకరిస్తానని చెప్పడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే, అతని ట్రాన్స్‌జెండర్ గుర్తింపు, జైలు బ్యారక్ సమస్య, వర్షిణీతో సంబంధం వంటి అంశాలు ఈ కేసును సంక్లిష్టంగా మార్చాయి.

## భారతదేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహాగణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్

### -నేడు ఆయన వర్ధంతి



( పెండ్యాల రామ్ కుమార్, మంథని )అపారమైన మేధస్సుతో భారతదేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహాగణిత శాస్త్రవేత్త మన శ్రీనివాస రామానుజన్. 1887 డిసెంబర్ 22న తమిళనాడులోని ఉత్తర అర్కాట్ జిల్లా ఈరోడ్‌లో ఓ నిరుపేద కుటుంబంలో పుట్టాడు. ఆయన తలిదండ్రులు కోమలమ్మాళ్, శ్రీనివాస అయ్యంగార్. పన్నెండేళ్ల వయసులోనే అసాధారణ బాలునిగా గుర్తింపు పొందిన రామానుజన్ 'ఆయిలర్' సూత్రాలు, త్రికోణమితికి చెందిన అనేక సమస్యలను స్వయంగా సాధించాడు. రామానుజన్‌లోని తెలివితేటలను బయటకు తీసుకువచ్చిన గ్రంథం కార్ రాసిన 'సినాప్సిస్', అందులో ఆల్‌జీబ్రా, అనలిటికల్ జామెట్రీ వంటి విషయాల మీద దాదాపు 6165 సిద్ధాంతాలున్నాయి. వీటి నిరూపణలు చాలా కష్టంగా ఉండేవి. పెద్ద పెద్ద ప్రొఫెసర్‌లు సైతం ఎన్నో పుస్తకాలు రిఫర్ చేసినా అర్థం చేసుకోలేకపోయిన సూత్రాలకు రామానుజన్ ఎటువంటి పుస్తకాలను తిరగేయకుండా వాటి సాధనలను అలవోకగా కనుక్కునేవాడు. అప్పటికే అందులో చాలా సమస్యలు నిరూపించబడ్డాయన్న విషయం తెలియకపోవడంతో వాటిని తన పద్ధతితో సాధించాడు.కుంభకోణం గవర్నమెంటు కాలేజీలో చేరిన రామానుజన్ ఎఫ్.ఎ. పరీక్ష తప్పాడు. తర్వాత మద్రాస్‌లోని వచ్చయ్యప్ప కాలేజీలో చదువుకు చేరాడు. అక్కడ గణితోపాధ్యాయునిగా ఉన్న ఎన్.రామానుజాచారి సమస్యలను కఠినంగా చెప్తుంటే, రామానుజన్ వాటిని తనదైన రీతిలో తక్కువ సోపానాలతో సాధించేవాడు. రామానుజన్ ప్రతిభను గమనించిన ప్రొఫెసర్ సింగారవేలు ముదలియార్, రామానుజన్‌తో కలిసి మ్యాథమెటికల్ జర్నల్స్‌లో క్లిష్టమైన సమస్యలను చర్చించి సాధిస్తుండేవారు. తర్వాత రామానుజం 1909లో జానకి అమ్మాళ్‌ను పెళ్లి చేసుకున్నాడు. మ్యాజిక్ స్క్వేర్స్, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, ప్రధాన సంఖ్యలు, పార్టిషన్ ఆఫ్ నంబర్స్, ఎలిప్టిక్ ఇంటిగ్రల్స్ వంటి విషయాలపై పరిశోధనలు కొనసాగించేవాడు. 1913లో మద్రాస్ పోర్ట్‌ట్రస్ట్‌కు వచ్చిన ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త డా?వాకర్ రామానుజన్ పరిశోధనలు చూసి ఆశ్చర్యపోయి, రామానుజన్ కనుగొన్న 120 పరిశోధనా సిద్ధాంతాలను ఆ కాలంలో ప్రసిద్ధుడైన కేంబ్రిడ్జి ప్రొఫెసర్ గాడ్ ఫ్రె హెరాల్డ్ హార్డి (1877-1947)కి పంపాడు. ఉన్నతస్థాయి గణితజ్ఞుడు రాయగల ఆ ఫలితాలను చూసి వెంటనే రామానుజన్‌ను జి.హెచ్.హార్డీ కేంబ్రిడ్జి యూనివర్సిటీకి ఆహ్వానించారు. అక్కడ రాత్రనకా, పగలనకా గణితం పైనే ఏకాగ్రత పెట్టి కొత్త సిద్ధాంతాలను కనిపెట్టాడు రామానుజన్. ఫిబ్రవరి 28, 1918లో 'ఫెలో ఆఫ్ ద రాయల్ సొసైటీ' గౌరవం పొందిన రెండవ భారతీయుడిగా, 1918 అక్టోబర్‌లో 'ఫెలో ఆఫ్ ద ట్రినిటీ కాలేజి' గౌరవం పొందిన మొదటి భారతీయుడిగా చరిత్రకెక్కాడు. 1919 మార్చిలో భారతదేశానికి తిరిగి వచ్చాడు. మనదేశ ఔన్నత్యాన్ని జగతికి చాటిన రామానుజన్, అనారోగ్య కారణంగా చివరకు ఏప్రిల్ 26, 1920న అస్తమించాడు. అప్పటికి ఆయన వయసు 33. చివరిదశలో 'మ్యాజిక్ స్క్వేర్', 'ప్యూర్ మాథ్స్‌కు చెందిన క్యాన్సర్ పరిశోధనలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని 1986-87 రామానుజన్ శతజయంతి ఉత్సవాల్లో గణిత శాస్త్రవేత్తలు ప్రకటించారు. రామానుజన్ నోటు పుస్తకాలపై, గణిత సిద్ధాంతాలపై రామానుజన్ ఇనిస్టిట్యూట్‌లో, అమెరికాలోని 'ఇలినాయిస్' యూనివర్సిటీలో నేటికీ రీసెర్చ్ జరుగుతోంది.

# ఆపరేషన్ కర్రెగుట్ట...

ఖమ్మం, ఏప్రిల్ 25, కర్రెగుట్ట చుట్టూ యుద్ధవాతావరణం నెలకొంది. ఆపరేషన్ కగార్ పేరుతో 20 వేల మంది భద్రతా బలగాలు తెలంగాణ?ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టను చుట్టుముట్టాయి. అదే సమయంలో హెలిక్యాప్టర్ ద్వారా ఆపరేషన్ కూడా నడుస్తోంది. మూడు రోజులుగా ఈ ఆపరేషన్ నడుస్తోంది. కర్రె గుట్టపై దాదాపు వెయ్యి మంది మావోయిస్టులు డెన్ ఏర్పాటు చేసుకున్నట్టు సీఆర్పీఎఫ్ అనుమానిస్తోంది. కర్రెగుట్టపై ది మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేత హిడ్మా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఆపరేషన్ కగార్ పేరుతో ఇప్పటి వరకు దండకారణ్యంలోని అబూజ్ మడ్ ప్రాంతాన్ని దాదాపుగా స్వాధీనం చేసుకున్నాయి కేంద్రబలగాలు. అబూజ్ మడ్ కు ఆనుకొని కర్రెగుట్ట మొదలవుతుంది.కర్రెగుట్టకు సంబంధించి.. బీజాపూర్ జిల్లాలోని ఊసూరు బ్లాక్, ఆవు పల్లి, పూజారి కాంకేడ్ ప్రాంతాలు ఛత్తీస్ గఢ్?లో ఉండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల, ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం మండలాలకు విస్తరించి ఉన్నాయి. కర్రె గుట్టలపై తెలంగాణలో పాముదూరు, తడపల, జెల్ల, డోలి, చెలిమల, బండారు పల్లి, ముకునూరు గ్రామాలుండేవి. ఈ గ్రామాలను గతంలోనే ఖాళీ చేయించి వారికి వేరే ప్రాంతాల్లో పునరావాసం కల్పించారు. అయితే పెనుగోలు గ్రామస్తులు మాత్రం అక్కడే ఉన్నారు.ఆబూజ్ మడ్ పై కేంద్ర బలగాలు ఆపరేషన్ మొదలు పెట్టగానే మావోయిస్టులు సమీపంలోనే ఉన్న కర్రెగుట్టకు మారినట్టు తెలెస్తోంది. ఇక్కడ డెన్ లు ఏర్పాటు చేసుకొని ఆయుధాలను దాచినట్టు చెబుతున్నారు. ఇక్కడికి పోలీసులు, భద్రతా బలగాలు రాకుండా గుట్ట చుట్టూ ల్యాండ్ మైన్స్ పెట్టినట్టు సమాచారం. పలువురు ఆదివాసీలు వేట కోసం కర్రెగుట్టకు వెళ్లి ఇటీవల మృత్యువాత కూడా పడ్డారు.మావోయిస్టులు కర్రెగుట్టపై డెన్ ఏర్పాటు చేసుకున్నట్టు సమాచారం అందుకున్న కేంద్ర బలగాలు స్పెషల్ ఆపరేషన్ కు శ్రీకారం చుట్టాయి. మూడు వైపుల నుంచి గుట్టను చుట్టుముట్టాయి. దీంతో పాటు హెలిక్యాప్టర్లు, డ్రోన్ల ద్వారా అణువనువూ తనిఖీ చేస్తున్నాయి. అబూజ్ మడ్ పరిధిలోని ఆదివాసీ గూడేలకు రోడ్లు వేసుకుంటూ ఆపరేషన్ మొదలు పెట్టిన సీఆర్పీఎఫ్ బలగాలు ప్రస్తుతం కర్రెగుట్ట వద్దకు చేరుకున్నాయి. అయితే ఈ ఆపరేషన్ రాష్ట్ర పోలీసులకు సంబంధం లేకుండా జరుగుతోంది. అదే విధంగా ఫారెస్టు అధికారులు సైతం కర్రెగుట్ట వైపు రావద్దంటూ సీఆర్పీఎఫ్ ఆదేశాలు జారీ చేసింది. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చే వరకు స్థానిక పోలీసులు ఎంటర్ అయ్యే అవకాశం లేదు.మావోయిస్టులు కర్రెగుట్టను సేఫ్టీ ప్లేస్?గా భావిస్తున్నారు. ఇదొక గుట్టల సముదాయం.. ఒక గుట్ట దిగగానే కొంత మైదాన ప్రాంతం ఉంటుంది.. ఆ వెంటనే గుట్ట స్టార్ట్ అవుతుంది. గుట్టల కింద సహజ సిద్ధంగా ఉండే బంకర్లు, సొరంగ మార్గాలున్నాయి. ఒక్కో బంకర్ చాలా విశాలంగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. సెలయేళ్లు కూడా ప్రవహిస్తూ ఉంటాయి. మూడు కాలాలూ నీటి వసతి ఉంటుందని అంటున్నారు. అయితే అబూజ్ మడ్?ను సీఆర్పీఎఫ్ బలగాలు స్వాధీనం చేసుకున్న దరిమిలా.. మావోయిస్టులు కర్రెగుట్టలను సేఫ్టీ ప్లేస్ గా భావించే భారీ మొత్తంలో ఆయుధాలను తీసుకొని ఇక్కడికి వచ్చి ఉంటారని తెలుస్తోంది. ఇక్కడే డెన్ ఏర్పాటు చేసి ఉంటారనే అనుమానాలున్నాయి.ఆపరేషన్ కగార్?లో భాగంగా కర్రెగుట్టపై బేస్ క్యాంప్ ఏర్పాటు చేసుకొనేందుకు సీఆర్పీఎఫ్, భద్రతా బలగాలు రెడీ అవుతున్నాయి. ఇక్కడ ఆయుధాలను భద్రపర్చిన మావోయిస్టులు తిరిగి వస్తే వారిని పట్టుకోవడమే ఈ బేస్ క్యాంప్ లక్ష్యమని అంటున్నారు. ఈ ఆపరేషన్ మూడు నెలల పాటు కొనసాగుతుందని తెలుస్తోంది. ఏది ఏమైనా మావోయిస్టుల ఏరివేతలో ఇది అతి పెద్ద ఆపరేషన్ గా చెబుతున్నారు.

# భూ భారతి చట్టం ఆధారంగానే భూముల నిర్వహణ

వరంగల్, ఏప్రిల్ 25, తెలంగాణలో భూ భారతి చట్టం అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో ఈ సేవలు పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చాయి. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ సేవలు అందుబాటులోకి వస్తాయి. మరోవైపు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ అధికారులు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు. మండలాల వారీగా వీటిని చేపడుతూ... కొత్త చట్టం ప్రయోజనాలను వివరిస్తున్నారుభూముల నిర్వహణతో పాటు రిజిస్ట్రేషన్ల వంటి అంశాలన్నీ కూడా భూ భారతి పోర్టల్ ఆధారంగానే జరగనున్నాయి. గతంలో ఉన్న ఆర్వోఆర్-2020ను రద్దు కావటంతో... భూ భారతి చట్టం ఆధారంగానే భూముల నిర్వహణ సేవలు అందుబాటులో ఉండనున్నాయి. రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ వంటి ప్రక్రియలో ప్రభుత్వం పలు మార్పులను కూడా తీసుకువచ్చింది.రైతులకు ఇబ్బందులు లేకుండా కొత్త చట్టంలో కీలక సెక్షన్లను పొందుపర్చినట్లు ప్రభుత్వం ప్రకటించింది. పట్టా భూముల యజమానుల హక్కుల సంరక్షణతోపాటు ప్రభుత్వ భూముల పరిరక్షణకు కూడా కొత్త చట్టంలో భద్రతాపరమైన సెక్షన్లను ఏర్పాటు చేశారు. పోర్టల్ లో చూస్తే లావాదేవీల నిర్వహణతో పాటు సమాచార సేవలను వేర్వురుగా పొందుపరిచారు. అయితే ఇందులో నిషేధిత భూముల జాబితాను కూడా పొందుపరిచారు.నిషేధిత భూముల వివరాలను ఇలా చెక్ చేసుకోండి:నిషేధిత భూమి వివరాలు తెలుసుకునేందుకు ముందుగా భూ భారతి అధికారిక పోర్టల్ లోకి వెళ్లాలి.హోం పేజీలో కనిపించే సమాచార సేవల్లోకి వెళ్లాలి. ఇక్కడ నిషేధిత భూములు అనే ఆప్షన్ ఉంటుంది.నిషేధిత భూముల ఆప్షన్ పై క్లిక్ మరో పేజీ ఓపెన్ అవుతుంది.ఇక్కడ జిల్లా, మండలం, గ్రామ వివరాలను నమోదు చేయాలి. అక్కడ సూచించే కోడ్ ను ఎంట్రీ చేయాలి.సబ్మిట్ చేస్తే గ్రామం వారీగా నిషేధిత భూముల వివరాలు డిస్ ప్లే అవుతాయి.నిషేధిత భూములపై లావాదేవీలు నిర్వహించడానికి వీలు ఉండదు.గతంలో ధరణి పోర్టల్ ఉండగానే..ఈ భూముల వివరాలను ప్రత్యేక కాలమ్ లో ఉంచారు. అయితే కొన్ని పట్టా భూములు కూడా ఈ జాబితాలో చేరాయనే ఫిర్యాదులు కూడా ఉన్నాయి. వీటిని పరిశీలించి.. తొలగించే అధికారం కలెక్టర్లకు ఉండేది. అయితే ఈ విషయంలో చాలా ఇబ్బందులు ఉన్నాయనే విమర్శలు వచ్చాయి.

# మే రాకుండానే మండుతున్న సూరీడు

అదిలాబాద్, ఏప్రిల్ 25, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గత వారం రోజులుగా ఎండ తీవ్రత పెరిగిపోయింది. నిప్పుల కొలిమిలా మారిపోయింది. బుధవారం గరిష్టంగా 44.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో జిల్లాలో ఉదయం నుంచే భానుడు?. భగభగలా మండిపోతున్నాడు.దీంతో జిల్లాలోని ప్రధాన పట్టణాలతో పాటు మండల కేంద్రాల్లో సైతం మధ్యాహ్నం రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. గత వారం రోజులుగా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. మూడు రోజులుగా అన్ని మండలాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో అధికారులు ఆరెంజ్, రెడ్ అలర్ట్ జారీ చేశారు.ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో పెళ్లిళ్లు, శుభకార్యాలకు వెళ్లేందుకు కూడా జనాలు జంకుతున్నారు. దాహం తీర్చుకునేందుకు చల్లని శీతల పానీయాల వైపు మొగ్గుచూపుతున్నారు. కొంత మంది వడదెబ్బకు గురై ఆసుపత్రుల పాలవుతున్న సంఘటనలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ లోని పలు ప్రాంతాలో ఐదు మంది వడ దెబ్బతో మృతి చెందినట్లు తెలిసింది.

ఉక్కపోత నుంచి ఉపశమనం పొందేందుకు కూలర్లు, ఏసీలను విపరీతంగా వాడుతున్నారు. వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలను పాటిస్తున్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ఇంట్లోంచి బయటకు రావడం లేదు.ఏప్రిల్ నెలలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా ఎండల తీవ్రత ఉంది. దీంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. రానున్న మే మాసంలో పరిస్థితి ఎలా ఉంటుందోనన్న ఆందోళనలో జనాలు ఉన్నారు. రోహిణి కార్తె నాటికి పరిస్థితి మరింత మారిపోయే అవకాశం ఉంది.ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి?.వేసవిలో వడదెబ్బ నుంచి రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు, అధికారులు సూచిస్తున్నారు. తలనొప్పి, వికారం, కళ్లు తిరగడం, వాంతులు చేసుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదిచాలని హెచ్చరిస్తున్నారు. ప్రతీరోజూ 5 నుంచి 6 లీటర్ల నీటిని తాగాలని, శీతల పానీయాలకు బదులు మజ్జిగ, నిమ్మ, పండ్ల రసాలు తాగడం ఉత్తమమని అంటున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు ఎండలో ప్రయాణం చేయకూడదని సూచిస్తున్నారు.

# అంగట్లో సరుకుల్లా బర్త్ సర్టిఫికేట్లు.. రూ.15 వేలు

హైదరాబాద్, ఏప్రిల్ 25, దేశంలో ఉగ్రదాడి అలజడి రేపిన సమయంలో తెలంగాణలోని కొందరు ఉద్యోగుల తీరు ఆందోళన కలిగిస్తోంది. కొందరు ఉద్యోగులు డబ్బు కోసం ఎంతకైనా తెగించి అంగట్లో సరుకుల్లా ఎవరికైనా బర్త్ సర్టిఫికేట్లు జారీ చేసే స్థాయికి దిగజారడం దేశ భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగిస్తుంది. ప్రభుత్వ యంత్రాంగంలోని కొందరు వ్యక్తులు స్వార్థపూరితంగా వ్యవహరించడం వల్ల దేశ భద్రత ప్రమాదంలో పడుతోంది. వ్యవస్థలోని అవినీతిని, బాధ్యతారాహిత్యాన్ని కూడా తెలియజేస్తున్నాయి.దేశంలో అక్రమంగా ప్రవేశించిన ఇద్దరు బంగ్లాదేశీయులకు నకిలీ బర్త్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డులు జారీ చేసి వారు పాస్‌పోర్ట్ పొందేలా చేసిన ఘటనలో హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. నార్సింగి మున్సిపాలిటీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి జి.సుధీర్ కుమార్ , మహ్మద్ ముఖీబ్, టి.సాయి కిరణ్, జి.రంజనీకాంత్ , బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ హసిబుల్, రోహన్ షాలను అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. ప్రధాన నిందితుడు హసిబుల్ ఢాకా నుంచి నాలుగేళ్ల క్రితం రూ.25 వేలు చెల్లించి అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించాడు. కోల్‌కతాలో జోవన్ చౌదరి అనే నకిలీ పేరుతో ఆధార్ కార్డు పొందాడు. అక్కడ కరాటే కోచ్‌గా పనిచేస్తూ.. 2023లో మలక్‌పేట్‌కు చెందిన జయాచౌదరితో ఫేస్‌బుక్ ద్వారా పరిచయం పెంచుకున్నాడు. తాను కోల్‌కతా పౌరుడినంటూ నమ్మించి ఆమెను వివాహం చేసుకున్నాడు.మలక్‌పేట్‌లో నివాసం ఉంటున్న హసిబుల్.. నార్సింగి మున్సిపాలిటీ ఉద్యోగి సుధీర్‌కు రూ.15,000 లంచం ఇచ్చి నకిలీ జనన ధ్రువీకరణ పత్రం సేకరించాడు. తరువాత ఓటరు కార్డు కూడా పొందాడు. ఇదే మార్గంలో బంగ్లాదేశ్‌కే చెందిన రోహన్ షాకూ నకిలీ బర్త్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు ఇప్పించాడు. వీరిద్దరూ పాస్‌పోర్ట్‌కు దరఖాస్తు చేయగా.. అనుమానాస్పదంగా ఉండటంతో టాస్క్‌ఫోర్స్ రంగంలోకి దిగింది. మఫ్టీలో నార్సింగి మున్సిపల్ కార్యాలయానికి వెళ్లిన పోలీసులు ఫేక్ బర్త్ సర్టిఫికేట్ కావాలని అడగగానే సుధీర్ అంగీకరించడంతో బండారం బయటపడింది. ఆరుగురు నిందితులను అరెస్టు చేసి మలక్‌పేట్ పోలీసులకు అప్పగించారు.

# మైనింగ్ ఆఫీసు మూసివేత

మహబూబ్ నగర్, ఏప్రిల్ 25,నాగర్ కర్నూల్ జిల్లా మైనింగ్ శాఖ కార్యాలయానికి అద్దె భవనం దొరకక అవస్థలు తప్పడం లేదు. గత కొద్దికాలంగా ప్రస్తుతం ఉన్న అద్దె భవనంలో కార్యాలయం ఖాళీ చేయాలని యజమానులు ఒత్తిడి తేవడంతో అధికారులు అయోమయంలో పడ్డారు. గత ప్రభుత్వం అన్ని శాఖలకు ఉమ్మడిగా జిల్లా ల్లో కలెక్టరేట్ కార్యాలయాన్ని నిర్మించినప్పటికీ ఆ కార్యాలయంలో మైనింగ్ శాఖకు భవనాన్ని కేటాయించకపోవడంతో చాలాకాలంగా మార్కెట్ యార్డ్ సమీపంలోని అదే భవనంలోనే మైనింగ్ శాఖను కొనసాగించారు. గత కొన్ని నెలలపాటు ఖాళీ చేయా లని ఒత్తిడి తెచ్చినప్పటికీ అధికారులు స్పం దించకపోవడంతో గత రెండు రోజుల క్రితం అద్దె భవనం యజమానులు కార్యాలయానికి ఇంటర్నెట్, విద్యుత్ కనెక్షన్ వంటివి తొలగించారు.కార్యాలయానికి సేవ లు అందుకునే వినియోగదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితి ఏర్పడింది. పట్టణంలోని ఆయా రెంట్ బిల్డింగ్ కోసం అన్వేషణ జరుగుతున్నప్పటికీ రెంట్ ధర ఎక్కువగా చెబుతుండడంతో అధికారులు అయోమయంలో పడ్డారు. ప్రభు త్వం నిర్మించిన పాత కలెక్టరేట్ భవనం, ప్రస్తుత కలెక్టరేట్ భవనాలు అందుబాటులో ఉన్నప్పటికీ కొన్ని కార్యాలయాలు నేటికీ అద్దె భవనంలోనే కొనసాగుతుండడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని విమర్శలు ఉన్నాయి.ప్రస్తుతం అద్దె భవనం దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్న మై నింగ్ శాఖ కార్యాలయానికి కూడా జిల్లా ఉన్నతాధికారులు కార్యాలయాన్ని ఏర్పాటుకు సహకరించకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్యులు.ప్రస్తుతం జిల్లాలో మన ఇసుక వాహనం పథకం అమల్లోకి తీసుకొచ్చిన నేపథ్యంలో వినియోగదారులు సామాన్యులు ఇంటి నిర్మాణం కోసం ఇసుక ఆన్లైన్ దరఖాస్తులను చేసుకుంటు న్నారు. దీంతోపాటు ఆయా వినియోగదారులకు రీచ్ నుం చి ఇసుకను తరలించిన అనంతరం వాటి నివేదికలను ఆన్లైన్లో పొందుపరచాల్సి ఉం టుంది

# వంశీ ఇంకెన్నాళ్లు...



విజయవాడ, ఏప్రిల్ 25,గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టయి దాదాపు డెబ్భయి రోజులు అవుతుంది. అయినా ఆయన ఇంకా జైలులోనే మగ్గుతున్నారు. కేసుల మీద కేసులు ఆయనపై వరస పెట్టి పెడుతున్నారు. అందుకోసమే బెజవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. వల్లభనేని వంశీని టీడీపీ కార్యాలయంలో ఉన్న సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులో వల్లభనేని వంశీని ఈ ఏడాది ఫిబ్రవరి 13న అరెస్ట్ చేశారు. అంటే నేటికి వల్లభనేని వంశీ అరెస్టయి దాదాపు డెబ్భయి రోజులవుతుంది. కొన్ని కేసుల్లో బెయిల్ వస్తున్నా మరికొన్ని కేసుల్లో మాత్రం బెయిల్ లభించడం లేదు. అందుకే ఆయన విజయవాడ జిల్లా జైలులోనే మగ్గిపోతున్నారు.. గన్నవరం పోలీస్ స్టేషన్ లో నమోదైన రెండు కేసుల్లో పీటీ వారెంట్లు జారీ అయ్యాయి. వారెంట్లపై నేడు విచారణ చేపట్టనున్న న్యాయస్థానం నిర్ణయాన్ని వెలువరించనుంది. కేవలం సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులతో పాటు గన్నవరం నియోజకవర్గంలో ఇసుక, గ్రావెల్స్ అక్రమ తవ్వకాలపై కూడా కేసులు నమోదయ్యాయి. అదే సమయంలో గన్నవరం టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులోనూ వల్లభనేని వంశీ నిందితుడిగా ఉన్నారు. వీటికి తోడు భూ కబ్జాల ఆరోపణలపై కూడా వంశీపై అనేక కేసులు నమోదు కావడంతో ఒక దాంట్లో బెయిల్ వస్తే మరొక కేసు మెడకు చుట్టుకుంటుంది. ఫిబ్రవరి 13న... వైసీపీ అధికారంలో ఉండగా వల్లభనేని వంశీ వ్యవహరించిన తీరుపై ఆగ్రహంగా ఉన్న కూటమి ప్రభుత్వం వల్లభనేని వంశీని అరెస్ట్ చేస్తుందని ముందే తెలిసినప్పటికీ ఇలా వరస కేసులు వచ్చిపడతాయని ఊహించలేదు. సోషల్ మీడియాలో టీడీపీ క్యాడర్ ప్రభుత్వాన్ని నిలదీస్తుండటంతో ఇక ఫిబ్రవరి 13న పకడ్బందీగా కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు. వల్లభనేని వంశీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గన్నవరం నియోజకవర్గాన్ని వదిలేసి హైదరాబాద్ లోనే ఉంటున్నారు. అక్కడే మకాం వేశారు. అయితే పోలీసులు మాత్రం అన్నికోణాల్లో ఆలోచించి వరస కేసులు నమోదవుతుండటంతో ఇప్పట్లో వల్లభనేని వంశీ బయటకు వచ్చే అవకాశం కనిపించడం లేదు. తాను వేసిన సింగిల్ బ్యారక్ కాదని, అందరిలోనూ కలిపి ఉంచాలని, బయట నుంచి ఆహారాన్ని తెప్పించుకునేందుకు అవకాశం ఇవ్వాలని వల్లభనేని వంశీ గతంలో న్యాయస్థానాన్నిఆశ్రయించారు. అదే సమయంలో మిగిలిన ఖైదీలతో పాటు తనను ఉంచాలని కూడా కోరారు. తనకు ప్రాణభయం ఉందని కూడా వల్లభనేని వంశీ చెప్పారు. అయితే వరసగా కేసులు నమోదవుతుండటం, ఒక కేసులో బెయిల్ వచ్చినా మరొక కేసులో అరెస్ట్ చేయడానికి పోలీసులు అన్నీ సిద్ధం చేస్తున్నారు. అందుకే వల్లభనేని వంశీ ఇప్పట్లో బయటకు వచ్చేందుకు ఛాన్స్ లేదు. ఇంకా బెజవాడలోని మండుటెండలకు మరికొద్ది కాలం జైలులోనే ఉండి పోవాల్సి పరిస్థితులు ఉన్నాయంటున్నారు.గత ఏడాది జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఘోరంగా పరాజయం పాలైన వైసీపీని చాలా మంది వదిలేశారు. కీలక రెడ్డి నాయకుల నుంచి అనేక మంది బీసీల వరకు.. కూడా పార్టీకి దూరమయ్యారు. ఈ క్రమంలో ఇప్పుడు కీలకమైన కార్యకర్తల వంతు వచ్చింది. ఏ పార్టీకైనా.. నాయకులతోపాటు.. కార్యకర్తలు చాలా కీలకం. నాయకులు జంప్ చేస్తారు..కానీ.. కార్యకర్తలు మాత్రం ఎంతో కొంత అంకిత భావంతో పార్టీలను అంటిపెట్టుకుని ఉంటారు. ఎన్నికల సమయంలోనూ..వారే కీలకం.ఈ విషయాన్ని గుర్తించే.. దాదాపు అన్ని పార్టీలూ..కార్యకర్తలే తమకు బలమని.. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తామని చెబుతాయి. కార్యకర్తల సెంట్రిక్‌గా అనేక కార్యక్రమాలు కూడా చేపడతాయి. అయితే.. వైసీపీ విషయానికి వస్తే.. కార్యకర్తలనను పక్కన పెట్టిన విషయం తెలిసిందే. గత వైసీపీ హయాంలో వలంటీర్లే సర్వస్వంగా అప్పట్లో సీఎం జగన్ వ్యవహరించారు. ఇది పార్టీకి మేలు చేయకపోగా.. ఓడించేసింది. తద్వారా.. పార్టీ నామరూపాలు లేకుండా పోయిందన్న చర్చ ఉంది.ఇంత పరాభవం తర్వాత.. ఒకటి రెండు సార్లు.. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తున్నానని జగన్ చెప్పుకొచ్చా రు. కానీ.. నెలలు గడిచిపోతున్నా.. ఆయన కార్యకర్తల విషయంలో ఎలాంటి నిర్ణయాలూ తీసుకోవడం లేదు. గుర్తింపు అంతకన్నా లేదు. పైగా.. టీడీపీ సహా కూటమి నాయకులు.. కార్యకర్తలపై పోరాటాలు చేయాలని పిలుపునిస్తున్నారు. ఇదే జరిగితే.. జైలుకు వెళ్తోంది.. కార్యకర్తలు, నాయకులే. కనీసం వారిని పరామర్శించడంలోనూ.. న్యాయపరంగా రక్షణ కల్పించడంలోనూ..వైసీపీ అధినేత విఫలమవుతున్నారు.ఆయా విషయాలను గమనిస్తున్న వైసీపీ కార్యకర్తలు.. ఇప్పుడు ప్లేట్ మార్చేస్తున్నారు. టీడీపీ కానీ.. జనసేన కానీ..కార్యకర్తలకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని వారు గుర్తించారు. సీఎం చంద్రబాబు సైతం..తన ప్రొటోకాల్ ను పక్కన పెట్టి మరీ.. కార్యకర్తలు, నాయకుల ఇళ్లకు వెళ్లి కష్టాల్లో ఉంటున్నవారిని ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారు. భరోసా కల్పిస్తున్నారు. ఈ పరిణామాలతో వవైసీపీలో అలజడి రరేగింది. ఇంకా పార్టీని నమ్ముకుని ఇక్కడే ఉంటే కష్టమనిభావిస్తున్న వారు.. జెండా మార్చేసేందుకు రెడీ అయ్యారు. గుంటూరు, కృష్ణా, నెల్లూరు, ఉభయ గోదావరి జిల్లాల్లో అనేక మంది కార్యకర్తలు.. గత రెండు రోజుల్లోనే టీడీపీ, జనసేనల బాటపట్టడం గమనార్హం

# ఏపీపీఎస్సీఎస్సీలో 18 నోటిఫికేషన్లు

విజయవాడ, ఏప్రిల్ 25, ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అంశం కొలిక్కి రావడంతో ఏపీలో ఉద్యోగ నియామక ప్రక్రియలో వేగం పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష తేదీలు ఖరారయ్యాయి. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ కూడా విడుదలైంది.ఎస్సీ వర్గీకరణ అంశం కొలిక్కి రావడంతో ఏపీపీఎస్సీలో పెండింగ్‌లో ఉన్న నోటి ఫికేషన్ల విడుదలకు ఏపీపీఎస్సీ సిద్ధమైంది. ఈ ఏడాది జనవరిలోనే నోటిఫికేషన్లు జారీ చేయాలని భావించినా ఎస్సీ వర్గీకరణ కార్యరూపం దాల్చక పోవడంతో నోటిఫికేషన్లు ఆలస్యమయ్యాయి.ఏపీ ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో 866 పోస్టుల భర్తీకి సంబంధించి 18 నోటిఫికేషన్లు ఏపీపీఎస్సీలో పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో అటవీ శాఖకు సంబంధించి 814 పోస్టులున్నాయి.ఎస్సీ వర్గీకరణకు తగ్గట్లు అన్ని శాఖల్లో రోస్టర్ పాయింట్లు ఖరారు చేయాల్సి ఉంది. ఈ కసరత్తు పూర్తవగానే ఏపీపీఎస్సీ నోటి ఫికేషన్ల జారీ చేయాలని భావిస్తోంది.శాఖల వారీగా భర్తీ చేయనున్న ఉద్యోగాలుఅటవీ శాఖలో సెక్షన్ ఆఫీసర్ పోస్టులు 100 ఉన్నాయి. వీటిలో 30 పోస్టులు క్యారీ పార్వర్డ్ పోస్టులుగా ఉ?నాయి.అటవీ శాఖలో బీట్ ఆఫీసర్ అండ్ అసిస్టెంట్ ఆఫీసర్ పోస్టులు 691 ఉన్నాయి. వీటిలో 141 క్యారీ ఫార్వర్డ్ పోస్టులు ఉన్నాయి.డ్రాఫ్ట్స్ మెన్ గ్రేడ్-2 టెక్నికల్ అసిస్టెంట్: పోస్టులు 13 ఉన్నాయి.వ్యవసాయ శాఖలో అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టులు 10, దేవాదాయ శాఖలో ఈవో పోస్టులు 7, జిల్లా సైనిక సంక్షేమ అధికారుల పోస్టులు 7, ఇంటర్మీడియట్ విద్యలో లైబ్రేరియన్ పోస్టులు 2, ఉద్యానశాకలో హార్టికల్చర్ పోస్టులు 2, మత్స్య శాఖలో అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు 2, భూగర్భ జలశాకలో టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు 2, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ క్యాటగిరీ 2 పోస్టులు 2, మునిసిపల్ శాఖలో సీనియర్ అకౌంటెంట్ పోస్టులు 11, టైపిస్ట్ పోస్టులు 1, అసిస్టెంట్? మోటర్ వెహికల్ పోస్టులు 1 ఉన్నాయి. వీటితో పాటు పలు క్యారీ ఫార్వార్డ్ పోస్టులు ఉన్నాయి.

# అమల్లోకి ఇంటర్ బోర్డులో సంస్కరణలు

గుంటూరు, ఏప్రిల్ 25,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఇంటర్ విద్యలో పలు సంస్కరణలు తీసుకువస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఐదు సబ్జెక్టులకు బదులు ఆరు సబ్జెక్టులను ఎంచుకోవల్సి ఉంటుంది. అయితే విద్యార్థులు ఎంపిక చేసుకున్న ఆరో సబ్జెక్టులో ఉత్తీర్ణత తప్పనిసరి కాదని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో తీసుకువచ్చిన అనేక సంస్కరణలపై సందేహాలు వ్యక్తమవుతుండటంతో బోర్డు ఈ మేరకు స్పష్టత ఇచ్చింది. ఫస్ట్ ఇయర్‌లో పార్ట్ 1 కింద ఇంగ్లిస్ సబ్జెక్టు ఉంటుంది. పార్ట్ 2 కింద తెలుగు, సంస్కృతం, అరబిక్ ఇలా భాష సబ్జెక్టులతోపాటు గ్రూపు సబ్జెక్టులు కూడా ఉంటాయి.పార్ట్ 3లో గ్రూపు సబ్జెక్టులు ఉంటాయి. అభ్యర్థి ఎంపీసీ గ్రూపు ఎంపిక చేసుకుంటే గణితం, భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం గ్రూపు సబ్జెక్టులు ఉంటాయి. అయితే విద్యార్థి ఎంపీసీ గ్రూపు తీసుకొని గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, ఇంగ్లిష్, తెలుగు చదువుతూ ఆరో సబ్జెక్టుగా జీవశాస్త్రం తీసుకున్నాడనుకుంటే జీవశాస్త్రంలో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాల్సిన అవసరం ఉండదన్నమాట. అంతేకాకుండా ఆరో సబ్జెక్టులో ఫెయిల్ అయినా ఐదు సబ్జెక్టులు పాసైనట్లు మెమో ఇస్తారు. ఒకవేళ ఆరో సబ్జెక్టులోనూ పాసైతే ప్రత్యేకంగా మరో మెమో జారీ చేస్తారు.కానీ పార్ట్2లో తెలుగు, సంస్కృతం, అరబిక్‌లాంటి భాష సబ్జెక్టులతోపాటు గ్రూపు ఆప్షనల్ సబ్జెక్టులు కలిపి మొత్తం 24 వరకు ఉంటాయి. వీటిల్లో ఏ సబ్జెక్టునైనా విద్యార్థి ఎంపిక చేసుకోవచ్చు. ఉదాహరణకు ఎంపీసీ విద్యార్థి గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, ఆంగ్ల భాష సబ్జెక్టుతోపాటు జీవశాస్త్రాన్ని ఎంపిక చేసుకుంటే జీవశాస్త్రంలో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. ఈ ఐదు సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత తప్పనిసరన్నమాట. వీళ్లు జేఈఈతోపాటు నీట్ పరీక్ష కూడా రాసుకోవచ్చు. ఒకే కోర్సులో ఇంజినీరింగ్, ఎంబీబీఎస్ చదివేందుకు అర్హత లభిస్తుంది. ఈ మేరకు ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌ను ప్రవేశ పెట్టడంతోపాటు ప్రశ్నపత్రాల విధానాన్ని మార్పు చేశారు. గతంలోలానే ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్‌ఈసీ గ్రూపులు ఉంటాయి. వీటిల్లో పార్ట్ 2లో ఎంపిక చేసిన సబ్జెక్టును చదువుకోవచ్చు. వీటితోపాటు విద్యార్థి ఆసక్తి మేరకు అదనంగా ఆరో సబ్జెక్టు చదువుకోవడానికి వీలుంటుంది.

# జాతీయ ప్రాజెక్టుగా రాజధాని..?


విజయవాడ, ఏప్రిల్ 26, నవ్యాంధ్ర రాజధాని అమరావతిని.. ఇప్పటి వరకు ఊహిస్తున్న దానికి భిన్నంగా.. మరింత డెవలప్ చేసేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కారు ప్రయత్నాలుచేస్తోంది. దీనిలో భాగంగా.. రాజధానిని జాతీయ ప్రాజెక్టుగా తీర్చిదిద్దేందుకు ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తోంది. ఈ క్రమంలో ప్రధాన జాతీయ రహదారులతో రాజదానిని అనుసంధానించే ప్రక్రియకు సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఇది పూర్తయితే.. అమరావతి.. అందరిదీ అనే భావనను మరింత పెంచి.. దీనిని పొరుగు రాష్ట్రాలకు కూడా చేరువ చేయనున్నారు. ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడులు పెట్టేవారిని ఆహ్వానిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. దీనికి తగిన విధంగా ఏర్పాట్లు చేస్తోంది. అంతర్జాతీయ విమానాశ్రయం అమరావతిలోనే ఉండేలా చర్యలు తీసుకుంటోంది. దీనికి సంబంధించి మరో 30-40 వేల ఎకరాల భూమిని సేకరించే దిశగా అడుగులు వేసింది. ఇది పూర్తయ్యేందుకు రెండేళ్ళ గరిష్ఠ సమయాన్ని నిర్దేశించుకుంది. ఇక, ఈ క్రమంలోనే రహదారుల విస్తరణకు కూడా.. కీలక నిర్ణయాలు తీసుకుంది. దీనిలో భాగంగా.. చెన్నై-కోల్‌కతా-హైదరాబాద్‌లతో రాజధానిని అనుసంధానించే జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. 2015-19 మధ్యే దీనికి సంబంధించిన కార్యాచరణ రూపొందించినా.. వివిధ కారణాలతో ముందుకు సాగలేదు. కానీ.. ఇప్పుడు దీనిని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. తద్వారా.. రాజధానిని దేశవ్యాప్తంగా.. అన్ని ప్రాంతాలకు అనుసంధానించాలని నిర్ణయించింది. దీనిలో కీలకమైన మూడు రహదారులపై మాస్టర్ ప్లాన్‌రెడీ చేసుకుంది. ఎలివేటెడ్ కారిడార్-5, ఎలివేటెడ్ కారిడార్-13, నేషనల్ హైవే ? 13లను నిర్మించి..వాటి ద్వారా హైదరాబాద్, చెన్నై, కోలకత వంటి నగరాలకు అమరావతిని కలుపుతారు.. తద్వారా..



దేశవ్యాప్తంగా రహదారి కనెక్టివిటీ మెరుగుపడుతుంది. పలువురుపెట్టుబడి దారులు.. కూడా..ఈ మార్గాలపై ఇటీవల సీఎం చంద్రబాబుతో చర్చించారు.దీంతో ఈ విషయంపై తాజాగా సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది.అదేసమయంలో కేంద్రానికి కూడా సమాచారం పంపించి.. ఆయారహదారుల నిర్మాణంపై క్లారిటీతీసుకుంటారు. దీంతో అమరావతి రాజధానిని జాతీయ ప్రాజెక్టుగా మరింత తీర్చిదిద్దాలని చంద్రబాబు భావిస్తున్నారు.పటేల్ తరహాలోఅమరావతిలో 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతిలోని నీరుకొండపై 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. విగ్రహ బేస్‌లో ఎన్టీఆర్ జీవితం, కళాకృతులు, మినీ థియేటర్ తదితరాలు ఉండనున్నాయి. డీపీఆర్ తయారీకి కన్సల్‌టెంట్ కోసం టెండర్లు ఆహ్వానించారు. నందమూరి తారకరామారావు భారీ విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రెండు రోజుల కిందట మునిసిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారథి గుజరాత్ పర్యటనలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని సందర్శించి వచ్చారు. ప్రాథమిక అంచనాల మేరకు 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఇందులో నీరుకొండ ఎత్తు 300 అడుగులు ఉంటుంది. దీని మీద 100 అడుగుల ఎత్తులో బేస్‌ను నిర్మిస్తారు. ఈ బేస్‌లోనే ఎన్టీఆర్ మెమోరియల్ హాల్, ఎన్టీఆర్ మ్యూజియం, ఎన్టీఆర్ జీవిత చరిత్ర తెలుసుకునేలా కళాఖండాలు, మినీ థియేటర్, కన్వెన్షన్ సెంటర్ ఉంటాయి. ఈ బేస్ పైన 200 అడుగుల ఎత్తైన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు.

# క్రియాశీలక రాజకీయాల్లోకి భువనమ్మ..

నెల్లూరు, ఏప్రిల్ 25, ప్రజా నాయకుడు.. లేదా నాయకురాలు.. కావడానికి జెండా పట్టుకునే తిరగాల్సిన అవసరం లేదని.. ఈ దేశంలో అనేక మంది నిరూపించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తూ.. ప్రజల మనసుల్లో చోటు దక్కించుకున్నవారు ఎందరో ఉన్నారు. అంత మాత్రాన వారు రాజకీయా ల్లో పాల్గొని పోటీ చేయాల్సిన అవసరం ఉండదు. ఇలాంటి వారిలో నర్మదాబచావో(నర్మదా నదిని రక్షించండి) పేరుతో ఉద్యమించిన మేధా పాట్కర్ వంటివారు ఉన్నారు.ఇప్పుడు అలానే అప్రకటిత ప్రజానేతగా.. సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వర నిలుస్తున్నారు. ఆమె.. ప్రజలకు చేరువ కావడం.. వారి సమస్యలు పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. నారా వారి సొంత నియోజకవర్గం కుప్పంలో ఎక్కువగా పర్యటిస్తున్నారు. నెలకు మూడు నుంచి నాలుగురోజుల పాటు అక్కడే ఉంటున్నారు. ఇక్కడ మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నారు. సాయం చేస్తున్నారు. అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నారు.అంతేకాదు.. ఒక్కకుప్పమే అయితే.. భువనేశ్వరి గురించి.. ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉండదు. ఎన్టీఆర్ జిల్లా నుంచి ఖమ్మం వరకు కూడా.. ఆమె తన ప్రజా ప్రస్థానాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. కృష్ణాజి ల్లాలోని తన తండ్రి గ్రామం నిమ్మకూరులో పెద్ద ఎత్తున పాఠశాలను నిర్మిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేద విద్యార్థులను ఎంపిక చేసి.. వారికి స్కాలర్ షిప్పులు అందిస్తున్నారు. ఎన్టీఆర్ ట్రస్టును మరింత బలోపే తం చేసి.. పేదలకు, సమాజంలో అణగారిన వర్గాలకు ఆసరా చూపిస్తున్నారు.ఇదంతా స్వచ్ఛంద సేవే కదా.. ప్రజానేత ఎలా అవుతారన్న ప్రశ్నలు సహజం. అయితే.. కేవలం స్వచ్ఛం ద సేవకు మాత్రమే భువనేశ్వరి పరిమితం కాలేదు. అవసరానికి తగిన విధంగా రాజకీయ అవతారం కూడా ఎత్తుతున్నారు. గత ఎన్నికల్లో ఊరూ వాడా ప్రచారం చేశారు. ఇప్పుడు కూడా.. పీ4 పథకంపై ఆమె అంతర్గతంగా పారిశ్రామిక వేత్తలతో చర్చిస్తున్నారు. వీరిలో మహిళా పారిశ్రామికవేత్తలను ఒప్పించే పనిలో ఉన్నారు. తద్వారా.. చంద్రబాబు ఆశయాలకు దన్నుగా నిలిచే ప్రయత్నం చేస్తున్నారు. సో.. భువనేశ్వరి రాజకీయ నేత కాకపోవచ్చు.. కానీ, అప్రకటిత ప్రజానేతగా మాత్రం గుర్తింపు పొందుతున్నారనడంలో



సందేహం లేదు. ఇటీవల కుప్పం డిగ్రీ కాలేజీలో భువనేశ్వరి ముఖాముఖిలో పాల్గొన్నారు. డ్రగ్స్, గంజాయి యువతను నాశనం చేస్తోందన్నారు. “వారి స్వలాభం కోసం చాలా మంది మిమ్మల్ని టెంప్ట్ చేస్తారు. చాలా జాగ్రత్తగా ఉండాలి. రోల్ మోడల్ పెట్టుకోవాలి” అని విద్యార్థులకు సూచించారు. ప్రతి పురుషుని సక్సెస్ మహిళతోనే ముడి పడి ఉంటుందన్నారు. “కాలేజ్ డేస్ గుర్తుకు వస్తున్నాయి. ఆషామాషీగా వెళ్లి మీరందరూ చేసేదే నేను కూడా కాలేజ్‌లో చేసేదాన్ని. మిమ్మల్ని చూసి గర్వంగా ఉంది. ఫ్యూచర్ ఆఫ్ ఇండియా అవర్ ఆంధ్రప్రదేశ్ లీడర్ ప్రతి ఒక్కరిలో ఉంటుంది. మీ హక్కుకోసం నడవాలి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మీకోసం సంపాదిస్తున్నారు. అది ఈజీ కాదు. హార్డ్ వర్క్. ఏదీ ఫ్రీగా రాదు. కష్టంతోనే వస్తుంది. బాలికలకు పట్టుదల, ధైర్యం, మీమీద నమ్మకం ఉండాలి. పెళ్లి అయ్యేదాకా ఒకటి, తర్వాత మరొకటి. రాజకీయాల్లో బిజినెస్‌లో నన్ను నేను లాక్కుని ముందుకు వెళ్ళాను. మన ధైర్యం మనకుండాలి'' అని వెల్లడించారు.ముందు నందమూరి కుమార్తెను.. బాబు భార్య సెకండ్. ఒక మహిళగా నేనేమిటి అనేది నాకు తెలుసు. మనందరిలోనూ ఆ శక్తి ఉంది. ఫోకస్ పనిలోపెడితే ముందుకు వెళ్ళచ్చు. హౌస్ వైఫ్ ఉన్నప్పుడు హెరిటేజ్ చూసుకోమన్నారు. నాకే ఏమీ తెలియదు. ఎండీగా బాధ్యతలు ఇచ్చారు. అందరినీ ఒకటే అనుకున్నాను. జీవితాలు బాగుంటాయి. హార్డ్ వర్క్ మీద నమ్మకం పెట్టాలి. నాన్నకంటే గొప్పవాడివి కావాలి. చేయకపోతే నీ ఫ్యూచర్ ఆగుతుంది అని నా కుమారునికి చెప్పా. మీ భవిష్యత్తు నీ చేతిలో ఉంది. ఎవరూ రారు. బద్ధకం ఉంటే జీవితంలో ఎదగలేరు. మీరే ఫ్యూచర్ లీడర్స్, ఏ రంగం లోనైనా. డిసిప్లిన్ ముఖ్యం. నాకు డిసిప్లిన్ ఎక్కువ. స్ట్రిక్ట్ నెస్ లేకపోతే నేను ముందుకు వెళ్లలేను. ఉద్యోగాలకు, ఆర్గనైజేషన్ టీమ్ వర్క్ ఉండాలి. అందరూ మనమే అంటేనే భవిష్యత్తు. సంతోషంగా కార్యక్రమం చేపట్టాలి. జీవితంలో టీచర్స్‌ను మరచిపోవద్దు. రెస్పెక్ట్ ఇవ్వాలి వారికి. అందరిలో ఉంటాయి తప్పులు. ఒక వేలు చూపిస్తే 4 వేళ్ళు మనల్ని చూపిస్తాయి. ఇవన్నీ ఎదుర్కొన్నాను నేను. వ్యాపారం, ఉద్యోగం అన్నింటిలోనూ ఆడపిల్ల దేనిలోనూ తక్కువకాదు. నా జీవితంలో చూస్తు న్నాను. సోషల్ మీడియా, యూట్యూబ్ మిమ్మల్ని మీ కుటుంబం నుంచి దూరం చేస్తుంది.

# బాబోయ్ ఉచిత ఆర్ టిసి ప్రయాణం పథకం వద్దు

కొడిమ్యాల,ఓ అవ్వా!ఎటుపోతున్న వే సంచులు బాగా పట్టుకుని పోతున్నావు అని అడిగింది లచ్చమ్మ నర్సమ్మను ఎటు లేదవ్వ గా జగిత్యాల లో ఉల్లిగడ్డలు, ఎల్లి పాయలు ఇక్కడికన్నా అగ్గో అత్తున్నాయట గాడికోయ్యి తీసుకొద్దామని పోతున్నా అని చెప్పింది నర్సవ్వ అయ్యో గట్లనా జర్ర ఆగరాదు నేనుకూడా అత్త సంచులు పట్టుకొని అన్నది లచ్చవ్వ ఇద్దరు కలసి బస్టాండ్ కాడి కెళ్ళి నిలవడి బస్ కోసం ఎదురు సూడంగానే వాళ్ళ ఇంటి దగ్గర ఉన్న ఎల్లవ్వ కనిపించింది. ఓ ఎల్లవ్వ నువ్వేటు పోతున్నావే బస్సు కాడికచ్చినవ్ అనంగానే ఎటులేదే మీరు మాట్లాడుకునేది ఇన్నానే నేను గూడ ఉల్లి గడ్డలు

కొంకుందామని అచ్చిన అన్నది నీ బస్ ఇంకా అత్తలేదు గీ బస్సు ఎప్పుడు అత్తదో ఏమో అని అటు ఇటు సూడంగానే కట్టే పట్టుకుని అటు ఓ ముసలయ్య అచ్చిండు. అగొ గీ తాతమన రాములు తాత లెక్కనే ఉన్నాడు.ఓ రాములు తాతా ఏడికే పోతున్నావు గీ బస్సు దగ్గరికి అచ్చినవ్ అని అడగంగానే జగితలా పొయ్యత్త బిడ్డా!ఓ రెండు ధోతుల జోడలు కొంకచ్చు కుంటా అని అచ్చిన గాని మమ్మల్ని బస్సు యెడ ఎక్కనిత్తండ్లు మొత్తం ఆడోళ్ళ తోటే నిండి పాయె మేము ఎక్కి నంక నిలువడి నిలవడి సచ్చేంత పనవుతుంది అనగానే ఎల్లవ్వ ఇంకా నయ్యం నీ పని నయ్యముంది ఇప్పుడు, ఇప్పుడు మా ఆడోళ్ళను సూడంగానే బస్సు ఆపకుంటా బుర్రుమని పోతుండ్లు ఆర్టీసీ వాళ్లకు కూడ అర్థమయ్యింది వీళ్లంతా అట్టి పనులకు కూడ బస్సులల్ల తిరుగుతుండ్లని అందుకే గీ ఉచిత పథకం ఏది ఇచ్చిన ప్రజలను మెప్పించే విధంగా ఉండి ప్రజలకు కూడ బాధ్యత కల్పించే విధంగా ఉంటే బాగుంటుంది అని చెప్పు కుంటపోతుంది ఎల్లవ్వ అంతలోనే బస్సు హారన్ వినిపించింది. బస్సు వచ్చి ఆగగానే ఒకళ్ల మీద ఒకళ్ళు పడి బస్సు ఎక్కారు.


# బ్లాక్ రైస్‌తో బోలేడు లాభాలు.. అస్సలు ప్రయోజనాలు తెలిస్తే వదిలిపెట్టరు



బ్లాక్ రైస్, ఎమ్పైరర్ రైస్ లేదా ఫార్బిడెన్ రైస్గా కూడా పిలవబడుతుంది. ఇది అధిక పోషకాలతో నిండిన ప్రత్యేకమైన రకం రైస్. ఈ రైస్ లో ఉన్న విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్ల శక్తి దానిని "సూపర్ ఫుడ్"గా నిలబెడుతుంది. చరిత్రలో దీన్ని చైనా రాజవంశానికి మాత్రమే అందుబాటులో ఉండే రైస్‌గా గుర్తించారు, అందుకే దీన్ని "నిషేధిత రైస్" అని కూడా పిలిచారు. ఆరోగ్య ప్రయోజనాలు యాంటీఆక్సిడెంట్ల శక్తి బ్లాక్ రైస్ లో ఆంథోసైనిన్ అనే రసాయనం అధికంగా ఉంటుంది, ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. ఇది కేన్సర్, గుండె జబ్బులు వంటి సమస్యల నుండి రక్షణ కల్పిస్తుంది. ఆంథోసైనిన్లు వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో, కణజాలాల రక్షణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. బ్లాక్ రైస్ లో ఐరన్, విటమిన్ ఇ, జింక్ వంటి ఖనిజాలు , విటమిన్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్తనిర్మాణంలో, చర్మ ఆరోగ్యంలో, ఇమ్యూన్ సిస్టమ్ బలపరిచే పనిలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ ఆహారాలతో నిద్రలేమి సమస్యకు చెక్.. హాయిగా నిద్రపోండి!!" హృదయ ఆరోగ్యం బ్లాక్ రైస్ లో అధికంగా ఉండే యాంటీఆక్సిడెంట్లు గుండెకు మేలు చేస్తాయి. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండె నాళాల్లో కాషాయాలను తగ్గిస్తుంది. తద్వారా గుండె సంబంధిత సమస్యల ముప్పును తగ్గిస్తుంది. డయాబెటిస్ నియంత్రణ బ్లాక్ రైస్ లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. దీనిలో ఉన్న అధిక ఫైబర్ కారణంగా రక్తంలో గ్లూకోజ్ అంతటా సమానంగా విడుదలవుతుంది. "అటుకులతో చేసిన ఆహారం తింటున్నారా?" బరువు తగ్గించడంలో సహాయపడుతుంది బ్లాక్ రైస్ లో అధికమైన డైట్ ఫైబర్ కారణంగా దీనిని తినడం వల్ల ఎక్కువసేపు తృప్తిగా ఉంటుంది. ఇది ఆకలిని నియంత్రించడంలో మరియు బరువు తగ్గడంలో సహాయపడుతుంది. బ్లాక్ రైస్‌లోని ఆంథోసైనిన్ మిశ్రమాలు చర్మానికి మేలు చేస్తాయి. బ్లాక్ రైస్ ను ఆహారంలో చేర్చడం వృద్ధాప్య ఛాయలను తగ్గించి చర్మానికి అందాన్ని అందిస్తుంది. పవన్ కళ్యాణ్ వన్ మాన్ షో.! 5గురు కేంద్రమంతులతో పాటు ఎంపీను కలుస్తున్న లివర్ డిటాక్సిఫికేషన్ బ్లాక్ రైస్ లో యాంటీఆక్సిడెంట్లు మరియు పోషకాలు ఉన్నందున ఇది లివర్‌ను డిటాక్సిఫై చేస్తుంది. ఇది హానికరమైన టాక్సిన్లను తొలగించి లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. అంతే కాకుండా దీని యాంటీఆక్సిడెంట్ శక్తి కణజాల రక్షణకు సహాయ పడుతుంది. కేన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయకంగా ఉంటుంది. బ్లాక్ రైస్ ను పులావు, సలాడ్, లేదా డ్రింక్స్ రూపంలో ఉపయోగించవచ్చు. ఇది సాధారణ రైస్ కంటే ఎక్కువ సమయం ఉడకడానికి పడుతుంది, కానీ దాని పోషకవిలువ దీనిని ప్రత్యేకంగా నిలబెడుతుంది. బ్లాక్ రైస్ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించాలనుకునే వారందరికీ అనువైన ఆహారం. ఇది కేవలం రుచి మాత్రమే కాదు. అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. రోజువారీ ఆహారంలో దీన్ని చేర్చడం ద్వారా ఆరోగ్యాన్ని బలపరుచుకోవచ్చు.

# బ్రష్ చేసిన వెంటనే టిఫిన్ తింటున్నారా? ఇది దంతాలను దెబ్బతీస్తుందా?

బ్రష్ చేసిన వెంటనే టిఫిన్ తినడం సాంప్రదాయంగా చాలా మందికి అనవాయితీ. అయితే దంతాలు తోమకున్న వెంటనే ఆహారం తీసుకోవడం సరైనదేనా? తింటే ఏమవుతుంది.ఇది తరచుగా మనం ఎదుర్కొనే ప్రశ్న. దీనిపై వైజ్ఞానిక అభిప్రాయం ,ఆరోగ్య దృష్టిలో కొన్ని ముఖ్యమైన అంశాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. దంత నిపుణుల అభిప్రాయం ప్రకారం, టిఫిన్ తినడానికి ముందు బ్రష్ చేయడం మంచి అలవాటు. ఇది నోటి శుభ్రతను మెరుగుపరుస్తుంది, అయితే టిఫిన్ తినడంలో కొంత విరామం పెట్టడం మంచిది. దంతాలను తోముకోవడం ఎందుకు ముఖ్యం? ప్లాక్ తొలగించడం: దంతాలపై పేరుకుపోయే ఆహారపు అవశేషాలు, బ్యాక్టీరియా కలిసి ప్లాక్ అనే పొరను ఏర్పరుస్తాయి. ఈ ప్లాక్ దంతాల ఎనామెల్‌ను దెబ్బతీసి, క్యావిటీలకు కారణమవుతుంది. బ్రష్ చేయడం ద్వారా ఈ ప్లాక్‌ను తొలగించి, దంతాలను రక్షిస్తాయి. బ్యాక్టీరియా ప్లాక్‌లో పెరిగి, దంతక్షయం, చిగుళ్ల వ్యాధులకు కారణమవుతాయి. కనుక బ్రష్ చేయడం ద్వారా ఈ బ్యాక్టీరియాను తొలగించి, నోటి ఆరోగ్యాన్ని కాపాడుకుంటాము. "ఖాళీ కడుపుతో ఈ ఒక్క జ్యూస్ తాగితే చాలు.. ఫ్యాట్ మొత్తం కరిగిపోవాల్సిందే!" బ్రష్ చేసిన వెంటనే ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రభావాలు: ఎనామెల్ ఎరోషన్: దంతాల ఎనామెల్ ఒక రకమైన మినరల్. బ్రష్ చేసిన వెంటనే ఆహారం తీసుకుంటే, ఎనామెల్ సున్నితంగా మారి, ఆహారంలోని ఆమ్లాలు దానిని దెబ్బతీస్తాయి. దీని వల్ల దంతాలు పసుపు రంగులోకి మారి, సున్నితంగా మారతాయి. బ్రష్ చేసిన తర్వాత వెంటనే ఆహారం తీసుకుంటే, మళ్ళీ ప్లాక్ ఏర్పడే ప్రమాదం ఉంటుంది. బ్రష్ చేయడం వల్ల కలిగే ప్రయోజనం తగ్గిపోతుంది. ఎనామెల్ దెబ్బతినడం వల్ల దంతాలు చల్లని, వేడి ఆహారాలకు సున్నితంగా మారతాయి. "పొద్దుతిరుగుడు గింజల్లో దాగున్న ఆరోగ్య రహస్యాలు!' పవన్ కళ్యాణ్ వన్ మాన్ షో.! 5గురు కేంద్రమంతులతో పాటు ఎంపీను కలుస్తున్న జీర్ణవ్యవస్థపై ప్రభావం: బ్రష్ చేసిన వెంటనే టిఫిన్ తింటే నోటిలో సలైవా ఉత్పత్తి తగ్గి జీర్ణక్రియ కొంత నెమ్మదిగా జరిగే



అవకాశం ఉంటుంది. ముఖ్యంగా, టిఫిన్‌లో ఉన్న కార్బోహైడ్రేట్లు సంపూర్ణంగా జీర్ణం కావడానికి సమయంపడుతుంది. అటు టూత్‌పేస్ట్‌లో ఉండే పదార్థాలు, ముఖ్యంగా ఫ్లోరైడ్, నోటి రుచిని తాత్కాలికంగా మార్చుతాయి. ఇది టిఫిన్‌లోని రుచులను ఆస్వాదించకుండా చేస్తుంది. బ్రష్ తర్వాత నోట్లో జూఊ స్థాయి: బ్రష్ చేసిన వెంటనే నోట్లోని జూఊ స్థాయి ఆల్కలైన్‌గా మారుతుంది. ఇది కొంతకాలం వరకు ఆహారాన్ని జీర్ణించడంలో అవరోధం కలిగించే అవకాశం ఉంటుంది. అందువల్ల, ఆహారం తినడం కొద్దిగా ఆలస్యం చేస్తే మంచిది. బ్రష్ చేసిన వెంటనే కాకుండా 10–15 నిమిషాల తర్వాత టిఫిన్ వంటి ఆహారాలు తినడం ఉత్తమం. ఈ సమయం గరిష్ఠమైన జీర్ణక్రియకు సహాయపడుతుంది. శక్తిని అందిస్తుంది. సరైన అలవాట్లు: బ్రష్ చేసిన తర్వాత సాదారణ నీటితో నోటిని శుభ్రం చేయండి. తర్వాత తగిన విరామం ఇచ్చి ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. టిఫిన్ తర్వాత మళ్లీ బ్రష్ చేయకపోయినా, నోటి శుభ్రత కోసం గార్గిల్ చేయడం ఉత్తమం. బ్రష్ చేసిన వెంటనే పుల్లటి పండ్లు, జ్యూస్‌లు, సోడా వంటి ఆమ్లత్వం ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం మంచిది కాదు. అయితే, ఒకవేళ మీరు బ్రష్ చేసిన వెంటనే టిఫిన్ తినక తప్పకపోతే, కనీసం 30 నిమిషాల తర్వాత తినడం మంచిది.

# మిరియాలు మన ఆరోగ్యానికి చేసే మేలు మరువతరమా!

మనం వంటల్లో ప్రతిరోజు మిరియాలు వాడుతూ ఉంటాం. మిరియాలు మనం ఉపయోగించే ముఖ్యమైన మసాలా దినుసులలో ఒకటి. ఇది మనం తినే ఆహారాలలో ఘటైన రుచిని ఇవ్వడంతో పాటు మనకు తెలియకుండానే మనకు ఎంతో ఆరోగ్యాన్ని కూడా ఇస్తుంది. మసాలా దినుసుల రారాజుగా చెప్పే మిరియాలను ప్రతిరోజు ఆహారంలో పరిమితంగా వినియోగిస్తే మిరియాలలో ఉండే ఔషధ గుణాలు మన ఆరోగ్యాన్ని కాపాడడానికి దోహదం చేస్తాయి. మిరియాలలో పోషకాలు మిరియాలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మనకు ఎంతో బాగా ఉపయోగపడతాయి. మిరియాలలో బోలెడన్ని పోషకాలు ఉంటాయి. మిరియాలలో విటమిన్ సి, క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ కే, కాపర్, ఐరన్ మరియు మాంగనీస్ ఉంటాయి. మిరియాలలో సంతృప్త కొవ్వులు, కొలెస్ట్రాల్ మరియు సోడియం చాలా తక్కువగా ఉంటాయి. "పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు.. పొరపాటున తిన్నారో..?" మిరియాలతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు మిరియాలను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మిరియాలు మన జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మిరియాలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు మన శరీరానికి ఎంతో బాగా దోహదం చేస్తాయి. డయాబెటిస్ రాకుండా మిరియాలు మనలను కాపాడుతాయి. మిరియాలు మన పోషకాల శోషణ పెంచుతాయి. మిరియాలలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మిరియాలతో ఈ అనారోగ్య సమస్యలకు చెక్ నరాల సంబంధిత సమస్యలు ఉన్నవారు మిరియాలను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ఆ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మిరియాలు మన రోగనిరోధక శక్తిని బాగా పెంచుతాయి. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంతోపాటు మన బరువు తగ్గడానికి మిరియాలు ఎంతో బాగా దోహదం చేస్తాయి. గొంతు నొప్పి జలుబు, వైరల్ ఫీవర్ వంటి ఇబ్బందులతో బాధపడేవారు మిరియాలు ఆహారంలో భాగంగా తీసుకుంటే వాటి నుంచి ఉపశమనం లభిస్తుంది. మిరియాలతో కీళ్ళవాతం నుండి ఉపశమనం మిరియాలు యాంటీసెప్టిక్ గా ఉపయోగపడతాయి. ఆర్థరైటిస్ తో బాధపడే వారికి కూడా మిరియాలు, కీళ్లవాతం నుంచి ఉపశమనం పొందడానికి దోహదం చేస్తాయి. ఇక ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న మిరియాలను ఆహారంలో భాగంగా చేసుకుంటే చాలా మంచిది. అయితే మిరియాలను మితంగానే తీసుకోవాలి అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలి.




# ఉదయాన్నే మొలకలు తింటే ఏం జరుగుతుందో తెలుసా..?




మొలకలలో విటమిన్ సి, ఫైబర్, జింక్, ఇనుము, కాల్షియం, ఫోలెట్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మొలకల్లో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలు తగ్గి జీర్ణక్రియ పనితీరు మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారికి మొలకలు చాలా సహాయపడతాయంటున్నారు.ఉదయం మొలకలు తినడం అనేది ఆరోగ్యకరమైన అలవాటు. మొలకలు పోషకాల గని. వీటిని ఉదయం తినడం వల్ల మన శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. మొలకలు తినడం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాలు: మొలకలు కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు మరియు ఫైబర్‌తో నిండి ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. ఉదయం మొలకలు తినడం వల్ల మనం రోజంతా చురుగ్గా ఉంటాము.మొలకల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, మలబద్ధకం నివారిస్తుంది. మొలకల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి, వ్యాధుల నుండి రక్షిస్తాయి. "ప్రతిరోజూ గుడ్డు తింటే గుండె ఆరోగ్యానికి మంచిదా? చెడ్డదా?." మొలకలు తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ ఆహారం. ఇవి ఎక్కువసేపు పొట్ట నిండిన అనుభూతిని కలిగిస్తాయి. దీంతో మనం అనవసరంగా తినడం నివారిస్తాయి.మొలకల్లో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. రక్తపోటును తగ్గిస్తాయి, రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి.మొలకల్లో యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని స్వేచ్ఛా రాశుల నుండి రక్షిస్తాయి. ఇవి ముడతలు పడకుండా నిరోధిస్తాయి, చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఏ రకమైన మొలకలు తినాలి? పెద్ద వరి మొలకలు: ఇవి ప్రోటీన్, ఫైబర్‌కు మంచి మూలం. కంది మొలకలు: ఇవి ఐరన్, కాల్షియంకు మంచి మూలం. మినప మొలకలు: ఇవి విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్‌కు మంచి మూలం. ఎలా తినాలి? సలాడ్‌లలో: మొలకలను సలాడ్‌లలో వేసుకొని తినవచ్చు. సూప్‌లలో: సూప్‌లలో వేసుకొని తినవచ్చు. స్మూతీలలో: స్మూతీలలో వేసుకొని తినవచ్చు. సాంబార్‌లో: సాంబార్‌లో వేసుకొని తినవచ్చు. " చికెన్ పచ్చడి తింటున్నారా..?! 5గురు కేంద్రమంతులతో పాటు ఎంపీను కలుస్తున్న ముఖ్యమైన విషయం: మొలకలను శుభ్రంగా కడిగి, తగినంత నీరు పోసి, చీకటి ప్రదేశంలో వేసి మొలకలు వేయాలి. మొలకలు వేసిన తర్వాత వాటిని రోజుకు రెండుసార్లు కడిగి, తడి లేకుండా వేయాలి. ముగింపు: మొలకలు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వీటిని తరచూ తినడం ద్వారా మనం ఆరోగ్యంగా ఉండవచ్చు.

# శీతాకాలంలో ఆకుకూరలు వీరికి డేంజర్... తెలుసుకోండి!

చాలామంది ఆకుకూరలను ఇష్టంగా తింటారు. ఆకుకూరలలో ఉండే పోషకాలు మన శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తాయని బలంగా నమ్ముతారు. ప్రతిరోజు ఆకుకూరలను తింటే ఆరోగ్యం అని కూడా చాలామంది భావిస్తూ ఉంటారు. అయితే ఆకుకూరలు తినడం మంచిది అయినప్పటికీ అతిగా ఆకుకూరలను తినడం ఏమాత్రం మంచిది కాదు. వర్షాకాలంలోనూ, శీతాకాలంలోనూ కొన్ని రకాల ఆకుకూరలను తినడం కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఇబ్బంది కలిగిస్తుంది. ఆకుకూరలతో ఆరోగ్యం ఒకరకంగా చెప్పాలంటే కొంతమందికి ఆకుకూరలు ఎక్కువగా తినడం విషంతో సమానం అని చెప్పొచ్చు. ఇక శీతాకాలంలో ఎవరు ఎక్కువగా ఆకుకూరలు తినకూడదు? తినడం వల్ల ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ఆకుకూరలు నిస్సందేహంగా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ప్రతిరోజు ఏదో ఒక ఆకుకూరను ఆహారంగా తీసుకుంటే ఉత్సాహంగా ఉండేందుకు దోహదం చేస్తుంది. "తల స్నానానికి ముందు జుట్టుకు నూనె రాస్తున్నారా? ఇది మంచిదేనా?" ఆకు కూరలలో ఫుల్ పోషకాలు ఆరోగ్యం కోసం వేలు, లక్షలు ఖర్చు పెట్టేవారు ఆకుకూరలతో ఆహారాన్ని అలవాటు చేసుకుంటే ఆసుపత్రి ఖర్చులు కొంతవరకు తగ్గించవచ్చని వైద్యులు చెబుతారు. ఆకుకూరల్లో కొవ్వు పదార్థాలు తక్కువగా ఉండడం, ప్రోటీన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉండడం వంటి కారణాలతో అవి మన ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయని చెబుతారు. వీళ్ళు ఆకుకూరలు తినొద్దు అయితే ప్రస్తుతం శీతాకాలం కావడంతో మార్కెట్లో రకరకాల ఆకుకూరలు అందుబాటులోకి వచ్చాయి. అయితే ముఖ్యంగా కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఎక్కువ ఆకుకూరలను తినకూడదు. ముఖ్యంగా శీతాకాలంలో ఎక్కువ ఆకుకూరలు తినకూడని వారు ఎవరు అంటే.. గ్యాస్ సంబంధిత సమస్యలతో బాధపడేవారు ఆకుకూరలు ఎక్కువగా తినకూడదు. ఆకుకూరలలో ఎక్కువగా ఫోలేట్ ఉంటుంది ఇది గ్యాస్ సమస్యను మరింత తీవ్రతరం చేసి వారిని ఇబ్బందికి గురిచేస్తుంది. 5గురు కేంద్రమంతులతో పాటు ఎంపీను కలుస్తున్న ఆఎ అఓ.. ఈ సమస్యలుంటే ఎక్కువ ఆకుకూరలు తినరాదు ఇక అలర్జీ సమస్యలతో బాధపడేవారు, గర్భిణీలు శీతాకాలంలో ఎక్కువ ఆకుకూరలను తినకూడదు. ఆకుకూరల్లో ఆక్సలేట్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇది అలర్జీ సమస్యను మరింత పెంచుతుంది. అంతేకాదు కీళ్ల నొప్పులతో బాధపడేవారు ఎక్కువ ఆకుకూరలను తినకూడదు. శీతాకాలంలో కీళ్ల నొప్పులు ఎక్కువ బాధిస్తాయి. అటువంటివారు ఆకుకూరలు తింటే ఆ సమస్య మరింత పెరుగుతుంది . "కాకరకాయతో కలిపి ఈ ఆహారాలు అస్సలు తినొద్దు.. ఎంత డేంజరంటే?" హై బీపీతో పాటు ఈ సమస్యలున్న వారు ఆకుకూరలు తినకండి కిడ్నీ సమస్యలతో బాధపడే వారు కూడా ఎక్కువ ఆకుకూరలను తినకుండా ఉంటేనే మంచిది. థైరాయిడ్ సమస్య ఉన్నవారు కూడా ఎక్కువ ఆకుకూరలకు దూరంగా ఉండాలి..అధిక రక్తపోటు సమస్య ఉన్నవారు ఆకుకూరలను ఎక్కువగా తినకూడదు. ఇది ప్రయోజనాన్ని చేకూర్చటానికి బదులు ఆరోగ్యానికి హాని చేస్తుంది. కాబట్టి ఈ సీజన్లో ఎక్కువ అక్కకూరలకు దూరంగా ఉండటం మంచిది





# సినిమా



## 143 మంది స్టార్స్ తో వాట్సాప్ గ్రూప్.. ఇప్పుడేమైంది?



తెలుగు చిత్ర పరిశ్రమలో కొందరు సినీ తారలు చాలా ఫ్రెండ్లీగా ఉంటారు. షూటింగ్‌ల బిజీ షెడ్యూల్‌లోనూ నటీనటులు ఒకరితో ఒకరు టచ్‌లో ఉండేందుకు ప్రత్యేక ప్రయత్నాలు చేస్తుంటారు. అలాంటి ఒక ప్రయత్నమే టాలీవుడ్ సెలబ్రిటీ వాట్సాప్ గ్రూప్. ఈ గ్రూప్‌లో రామ్ చరణ్, అల్లు అర్జున్, రానా దగ్గుబాటి, మంచు లక్ష్మి లాంటి టాప్ స్టార్స్‌తో పాటు మొత్తం 143 మంది ప్రముఖులు ఉన్నారట. ఇది చాలామందికి కొత్త విషయమే. ఈ గ్రూప్ గురించి ఇప్పటివరకు పలుమార్లు సమాచారం వచ్చిందైనా, తాజాగా నాని చెప్పిన వివరణ మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. సినిమా ప్రమోషన్, మ్యూచువల్ మోటివేషన్, ఫ్రెండ్‌షిప్ కోసం ఈ గ్రూప్‌ను సృష్టించామని నాని వివరణ ఇచ్చారు. ఓ ఇంటర్వ్యూలో నాని మాట్లాడుతూ, "ప్రారంభంలో ఈ గ్రూప్ చాలా యాక్టివ్‌గా ఉండేది. ప్రతిరోజూ పలు విషయాలపై చర్చలు జరిగేవి. సినిమాల టీజర్లు, ట్రైలర్లు పోస్టు చేసి అందరూ తమ అభిప్రాయాలను పంచుకునే వారమం. కానీ ప్రస్తుతం అంత రేంజ్‌లో యాక్టివిటీ లేదు. సారంగపాణి జాతకం ఎందుకంటే చాలా మంది స్టార్స్ ఫోన్ నంబర్లు మార్చేసారు, ఎవరికీ సమయం ఉండదు. అందరూ బిజీగా ఉంటున్నారు," అని వివరించాడు. ఈ గ్రూప్‌ను ఏదో మార్చేందుకు కాకుండా, ఒకరిని ఒకరు ప్రోత్సహించుకునే వేదికగా సృష్టించామని నాని చక్కగా వివరించాడు. "మేమంతా ఒకే పరిశ్రమలో ఉన్నా, ఒకే సమయంలో ఆలోచించలేము. అందుకే ఈ గ్రూప్ ఉపయోగపడేది. కానీ ఇప్పుడు ఎవరు ఏమైనా షేర్ చేస్తే.. వెంటనే రెస్పాన్స్ రావడం లేదు. కారణం గ్రూప్ మ్యూట్‌లోనే ఉంటుంది!" అని సరదాగా చెప్పుకొచ్చాడు. గ్రూప్ యాక్టివిటీ తగ్గడానికి మరో కారణం స్పామ్ మెసేజ్‌లే అని నాని తెలిపారు. "చాలా మంది కంటెంట్ కాకుండా జోక్స్, ఫార్వర్డ్స్ పెట్టడం మొదలుపెట్టారు. కొన్ని విషయాలు బోరింగ్ అవ్వడం వల్ల మెల్లగా ఆసక్తి తగ్గిపోయింది. ఫోన్ ఓపెన్ చేస్తే 70?100 అన్‌రీడ్ మెసేజ్‌లు కనిపిస్తాయి. వాటిని స్క్రోల్ చేయడం కష్టమే. అందుకే చాలామంది ఈ గ్రూప్‌కి అంతగా స్పందించకపోతున్నారు" అంటూ నిజాయితీగా వివరించాడు. ఇక మరోవైపు నాని నటించిన హిట్ 3 సినిమా మే 1న గ్రాండ్ గా విడుదల కాబోతోంది. సినిమాకు సంబంధించిన ప్రమోషన్ లో నాని ఈ విధంగా పలు ఆసక్తికరమైన విషయాలను షేర్ చేసుకుంటున్నారు. ఇక సినిమాపై ఇప్పటికే పాజిటివ్ వైబ్ క్రియేట్ అయ్యింది. నాని కెరీర్ లోనే అత్యంత హై వోల్టేజ్ యాక్షన్ సినిమాగా ఇది ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మరి సినిమా ఏ స్థాయిలో సక్సెస్ అవుతుందో చూడాలి.

## రష్మికని మందలించేలా లేరా..?


నేషనల్ క్రష్ రష్మిక పాన్ ఇండియా లెవెల్ లో ఫుల్ ఫాం లో ఉంది. ఆమె సినిమాలో ఉంది అంటే చాలు సినిమా సూపర్ హిట్ అనే టాక్ ఉంది. అందుకు తగినట్టుగానే వరుస హిట్లు కనిపిస్తున్నాయి. అందుకే రష్మిక కోసం దర్శక నిర్మాతలు క్యూ కడుతున్నారు. మొన్నటిదాకా సౌత్ ప్రొడ్యూసర్స్ కి అందుబాటులో ఉన్న రష్మిక పాన్ ఇండియా లెవెల్ లో పెరిగిన తన క్రేజ్ తో రెమ్యునరేషన్ పెంచేసిందని టాక్. దాని వల్ల సౌత్ సినిమాలు ముఖ్యంగా తెలుగు సినిమాలకు దూరమైందని తెలుస్తుంది. అందులో నేషనల్ లెవెల్ లో రష్మిక అందుకుంటున్న హిట్లు వందల కోట్ల కలెక్షన్స్ ఇవన్నీ ఆమె రేంజ్ మరింత పెంచాయి. ఈ క్రమంలో రష్మిక ఇప్పుడు తీసుకుంటున్న రెమ్యునరేషన్ కన్నా ఎక్కువ డిమాండ్ చేస్తుందని టాక్. మొన్నటివరకు సినిమా 6 నుంచి 8 కోట్ల దాకా భారీ రెమ్యునరేషన్ తీసుకుందట రష్మిక. ఐతే ఇప్పుడు తన దగ్గరకు వస్తున్న మేకర్స్ కి 10 కోట్లు ఇస్తేనే అన్నట్టుగా చెబుతుందట. రష్మిక మందన్న డిమాండ్ కి నిర్మాతలు షాక్ అవ్వకపోగా ఆమె కోరినంత ఇచ్చి మరీ ఆమెను తీసుకోవాలని చూస్తున్నారట. హిట్ ఫాం లో ఉన్న రష్మిక కచ్చితంగా సినిమాకు ప్లస్ అవుతుందే తప్ప ఆమె రెమ్యునరేషన్ పెద్ద లెక్కేమి కాదనే వారు ఉన్నారు. రష్మిక వాణిజ్య ప్రకటనలతో కూడా అదరగొట్టేస్తుంది. ఎలాగు సక్సెస్ ఫాం లో ఉన్నాం కాబట్టి ఆ క్రేజ్ ని కొనసాగించేలా యాడ్స్ లో కూడా నటించేస్తుంది అమ్మడు. ఇలా తన ప్రతి స్టెప్ తో కెరీర్ కి ప్లస్ అయ్యేలా చేసుకుంటూ అదరగొట్టేస్తుంది రష్మిక. ప్రస్తుతం రష్మిక ధనుష్ కుబేరతో



పాటు ది గర్ల్ ఫ్రెండ్ అనే సినిమా చేస్తుంది. ఈ రెండు సినిమాల తర్వాత మళ్లీ బాలీవుడ్ లో రెండు భారీ ప్రాజెక్ట్ లు ఉన్నట్టు తెలుస్తుంది. ఎంచుకునే పాత్రల్లో రష్మిక తన బెస్ట్ ఇస్తూ ఆడియన్స్ ని అలరిస్తుంది. అదీగాక అమ్మడికి కాస్త లక్ కూడా కలిసి వస్తుంది. అందుకే హిందీ లో తను చేసిన సినిమాలు సూపర్ హిట్ అవ్వడమే కాకుండా తెలుగు నుంచి పాన్ ఇండియా రిలీజైన పుష్ప 1, 2 సినిమాలు కూడా బ్లాక్ బస్టర్ అయ్యి అమ్మడికి సూపర్ క్రేజ్ ఏర్పడేలా చేశాయి. ఐతే ఈ హిట్ మేనియాను కొనసాగించేలా రష్మిక ప్రయత్నాలు చేస్తుంది.


## ఇంతకీ నానికి వెన్నెల దొరికిందా..?

నాచురల్ స్టార్ నాని మరో వారం రోజుల్లో హిట్ 3 తో రాబోతున్నాడు. ఈ సినిమా విషయంలో నాని చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. టాలీవుడ్ లో మినిమం గ్యారెంటీ హీరోగా క్రేజ్ తెచ్చుకున్న నాని సినిమా వెంట సినిమా చేస్తూ ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నాడు.హిట్ 3 ఇలా రిలీజ్ అవ్వడమే ఆలస్యం నెక్స్ట్ ప్యారడైజ్ మీద తన ఫోకస్ చేయాలని ఫిక్స్ అయ్యాడు. ఈ క్రమంలో నాని ఆ సినిమా కోసం ప్రిపేర్ అవుతున్నట్టు తెలుస్తుంది. ప్రస్తుతం హిట్ 3 ప్రమోషన్స్ లో బిజీ బిజీగా ఉన్న నాని ఆఫ్టర్ రిలీజ్ ఏమాత్రం గ్యాప్ లేకుండా ప్యారడైజ్ ని సెట్స్ మీదకు తీసుకెళ్లాలని చూస్తున్నాడు. శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ప్యారడైజ్ సినిమాను దసరా నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఐతే ఈ సినిమాలో హీరోయిన్ ఎవరన్నది ఇంకా క్లారిటీ రాలేదు. శ్రీకాంత్ ఓదెల, నాని చేసిన దసరా సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించింది. ఆమెనే ఈ సినిమాలో కూడా రిపీట్ చేస్తారా అంటే చెప్పడం కష్టమే. కీర్తి సురేష్ ఆల్రెడీ తమిళ్, హిందీ సినిమాలతో బిజీగా ఉంది. మరోపక్క నితిన్ ఎల్లమ్మ సినిమాలో కూడా అమ్మడు హీరోయిన్ గా నటిస్తుందని టాక్. సో ప్యారడైజ్ లో కీర్తి మాక్సిమం ఉండే ఛాన్స్ కనిపించట్లేదు. అసలు నాని ప్యారడైజ్ లో హీరోయిన్ రోల్ ఎలా ఉంటుంది. ఒకవేళ పవర్ ఫుల్ రోల్ అయితే నాని ఎవరిని తీసుకోవాలని అనుకుంటున్నాడు అన్నది తెలియాల్సి ఉంది. దసరా సినిమాలో హీరోయిన్ వెన్నెలగా కీర్తి సురేష్ నటించింది. మరి అదే డైరెక్టర్ చేస్తున్న ప్యారడైజ్ లో నానికి వెన్నెల దొరికిందా లేదా అని ఆడియన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. హిట్ 3 ప్రమోషన్స్ లో ప్యారడైజ్ గురించి పెద్దగా లీక్స్ ఇవ్వని నాని సినిమా మాత్రం అంచనాలకు మించి అంటున్నాడు. మరి దసరాతో తన మాస్ స్టామినా ప్రూవ్ చేసుకున్న నాని నెక్స్ట్ ప్యారడైజ్ తో ఎలాంటి హంగామా చేస్తాడన్నది చూడాలి. నానికి ప్యారడైజ్ మరో బ్లాక్ బస్టర్ బొమ్మగా ఫిక్స్ అవుతున్నారు ఫ్యాన్స్. ఐతే సినిమాలో చాలా సర్ ప్రైజ్ లు ఉంటాయని నాని ఊరిస్తున్నాడు. ప్యారడైజ్ ఫస్ట్ స్టేట్మెంట్ టీజర్ తోనే నాని ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేసిన విషయం తెలిసిందే.



## శ్రీవల్లి లేని పుష్పని జనాలు చూస్తారా..?

సుకుమార్ అల్లు అర్జున్ కాంబినేషన్ లో వచ్చిన పుష్ప రెండు భాగాలు రికార్డులు సృష్టించాయి. పుష్ప 1 ఒక రేంజ్ లో సక్సెస్ కాగా పుష్ప 2 పాన్ ఇండియా రికార్డులు కొల్లగొట్టింది. అల్లు అర్జున్ పూనకాలు తెప్పించే పర్ఫార్మెన్స్ పార్ట్ 1 కే నేషనల్ అవార్డ్ వచ్చేలా చేయగా పుష్ప 2 సినిమాతో కూడా మరోసారి అవార్డ్ గ్యారెంటీ అనిపించేశాడు. ఇక పుష్ప రెండు భాగాల్లో రష్మిక కూడా అదరగొట్టేసింది. శ్రీవల్లి పాత్రలో అమ్మడి యాక్టింగ్ సూపర్ అనిపించేసింది. ముఖ్యంగా పుష్ప 2 లో ఒక లెంగ్తీ డైలాగ్ లో అదరగొట్టేసింది రష్మిక. అంతేనా సాంగ్స్ లో అల్లు అర్జున్ కి ధీటుగా డ్యాన్స్ తో ఇంప్రెస్ చేసింది రష్మిక. ఐతే పుష్ప 2 చివర్లో పాత్రలన్నిటినీ ముగించేశాడు సుకుమార్. ఫ్యామిలీని మొత్తం బ్లాస్టింగ్ లో లేపేశారు. కేవలం పుష్ప రాజ్ ఒక్కడే మిగులుతాడు. మిగతా కథ అంతా అంటే పార్ట్ 3 అంతా కూడా అల్లు అర్జున్ ఒక్కడే నడిపిస్తాడు. పుష్ప పార్ట్ 3 ర్యాంపేజ్ లో శ్రీవల్లి కూడా ఉండటం కష్టమని చెప్పొచ్చు. సో హీరోయిన్ పాత్ర మూడో భాగం లో ఉండే ఛాన్స్ లేదు. ఒకవేళ పుష్ప 3 లో కొత్త హీరోయిన్ ని ఎవరినైనా తీసుకుంటాడా అన్నది తెలియాల్సి ఉంది. పుష్ప 3 విషయంలో సుకుమార్ ఆలోచన ఏంటి అతను ఏం చేయాలని అనుకుంటున్నాడు అన్నది తెలియాల్సి ఉంది. పుష్ప 2 తర్వాత అల్లు అర్జున్ అట్లీ తో సినిమా లాక్ చేసుకున్నాడు. ఈ సినిమా రెండేళ్లలో పూర్తి చేసి ఆ తర్వాత పుష్ప 3 కి రెడీ అయ్యేలా షెడ్యూల్ ప్లాన్ చేసుకున్నాడు. పుష్ప 2 టైం లోనే పుష్ప 3 కి దాచిన రష్ అంతా అలానే ఉంది. ఈలోగా సుకుమార్ కూడా రాం చరణ్ తో ఒక సినిమా ప్లానింగ్ లో ఉన్నాడు. మరి పుష్ప 3 కోసం ఆడియన్స్ ని వెయిటింగ్ చేయించేలా ఉన్నారు





## 'కల్కి 2' మొదలైతే రెండున్నరేళ్లు సెట్స్ లోనే!




'కల్కి 2' ఎప్పుడు పట్టాలెక్కుతుంది అన్న దానిపై సరైన క్లారిటీ లేదు. అందుకు కారణం ప్రభాస్ బిజీ షెడ్యూల్ ఒకటైతే? 'కల్కి 2' భారీ స్పాన్ ఉన్న కథ కావడంతో? చిత్రీకరణకు ఎక్కువ సమయంపడుతుం దన్నది మరో కారణం. మరి ఈ సినిమాకు మోక్షం ఎప్పుడు అంటే? ప్రభాస్-నాగ్ అశ్విన్ బలంగా సంక ల్పించినప్పుడే సాధ్యమవుతుంది. ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అయినా? రెండు...మూడు సినిమాలకు సమానంగా ఉంటుందని నాగీ ధీమా వ్యక్తం చేసాడు. భయం వెంటాడుతుందంటున్న అనుపమ అంటే ఒకేసారి రెండు..మూడు సినిమాలు కలిపి సాధిస్తే వచ్చే విజయం కల్కి 2 ఒక్క హిట్ తోనే సాధ్యమన్నది నాగీ ఉద్దేశం. తాజాగా నిర్మాణ వర్గాల నుంచి వినిపిస్తోన్న సమాచారం ఏంటంటే? కల్కి 2 షూటింగ్ రెండున్నరేళ్ల పాటు ఉంటుందంటున్నారు. సెట్స్ కి వెళ్లిన తర్వాత నిర్విరామంగా చిత్రీకరణ చేస్తే అంత సమయం పడుతుందంటున్నారు. మధ్యలో బ్రేక్ లు ఇస్తూ షూట్ చేస్తే అంతకు మించిన సమయం పడుతుందని చెబుతున్నారు. అలాగే ప్రభాస్ కూడా 'కల్కి 2' మొదలైతే గనుక మరో సినిమా షూటింగ్ చేసే సమయం కూడా ఉండదం టున్నారు. పూర్తిగా ఈ సినిమాకు బాండ్ అయిన పనిచేస్తే తప్ప రెండున్నరేళ్లలో పూర్తి చేయడం కష్టమం టున్నారు. రెండు న్నరేళ్లు గాక సీజీ వర్క్ కోసం అదనంగా ఎనిమిది నెలలు సమయం పడుతుందం టున్నారు. అందుకే ఈ చిత్రాన్ని పట్టాలెక్కించడంలో జాప్యం



# ఖబడ్దాద్ అంటూ ఎమ్మెల్యే జగన్ రెడ్డికి వార్నింగ్...

విజయవాడ(విజయ సారథి ప్రతినిధి సిరివెళ్ల నాగరాజు):99 పైసలకే భూములు కేటాయించినట్లు నిరూపించాలని జగన్ రెడ్డికి సవాల్.ఎమ్మెల్యే జగన్ రెడ్డి అండ్ ఉల్ఫా బ్యాచ్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు పెట్టుబడులు పెట్టేవారిపై విమర్శలు చేస్తే ఊరుకోంరాష్ట్రానికి పెట్టుబడులు వస్తుంటే జగన్ వికృత చేష్టలకు తెరలేపారు.కూటమి అధికారంలోకి వచ్చిన 9 నెలల్లో రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు ఎన్నారైలు అధైర్యపడద్దు అండగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి పెట్టుబడులు రావాలి...పరిశ్రమలు రావాలిసూట్ కేసు కంపెనీలు పెట్టిన వ్యక్తుల మాటలు నమ్మొద్దు×ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వున్నాడనే భరోసాతో, ఆయన విజన్ పై వున్న నమ్మకంతో అమెరికాలో సంపాదించిన డబ్బులతో రాష్ట్రాభివృద్ధి కోసం పెట్టుబడులు పెట్టి పరిశ్రమల స్థాపించటానికి వస్తున్న ఎన్.ఆర్.ఐలపై అసత్య ఆరోపణలతో బురద చల్లటానికి ప్రయత్నిస్తే సహించేదిద లేదు..ఖబడ్దార్ అంటూ పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ ను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఎన్.ఆర్.ఐలకు నేనున్నాంటూ భరోసా ఇచ్చారు. ఎన్.ఆర్.ఐలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు అన్ని విధాలుగా తాను కూడా సహకారం అందిస్తానని తెలిపారు. ఎన్.ఆర్.ఐ లతో పాటు ఇతర పారిశ్రామికవేత్తలు ఎపిలో పెట్టుబడులు పెట్టడానికి ఎలాంటి సంకోచం లేకుండా ముందుకు రావాలని ఆహ్వానించారు. ఎపి పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆహ్వానం పలికారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న ఎన్.ఆర్.ఐలను వెనక్కి పంపించేందుకు వైసిపి ఎమ్మెల్యే జగన్ అండ్ బ్యాచ్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండిస్తూ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో జగన్ చేసిన అవినీతి, కుంభకోణాలు బయటపడతాయనే భయంతో ప్రజల దృష్టి మరల్చేందుకు జగన్ అండ్ బ్యాచ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న ఎన్.ఆర్.ఐ లను వెనక్కి పంపించేందుకు అసత్య ఆరోపణలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి ఒక కంపెనీ కూడా తీసుకురావటం చేతకానీ జగన్ కి తెలిసింది డ్రామాలు ఆడటం ఒక్కటే అంటూ ఎద్దేవా చేశారు. ఇప్పుడు రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను వెనక్కి పంపించేందుకు ఆ కంపెనీలపై అసత్య ఆరోపణలు చేయటం జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ డ్రామా కంపెనీ ఒక పని గా పెట్టుకుందన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పదవీబాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో పరిశ్రమలకు 7 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయన్నారు. భారీ పెట్టుబడులు రాష్ట్రానికి రావటంతో ప్రజలకు ఉపాది ఉద్యోగావకాశాలు మెరుగైయ్యాయని తెలిపారు.. రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్న క్రమంలో వాటిని అడ్డుకునేందుకు పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ రెడ్డివికృత చేష్టలు, చర్యలకు పాల్పడుతున్నాడని మండిపడ్డారు.. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులతో రాష్ట్రం స్వర్ణాంధ్ర దిశగా ప్రయాణిస్తుంటే ఎప్పుడు కుట్రలు, కుతంత్రాలతో రాజకీయాలు నడిపే పులివెందుల జగన్ రెడ్డి మరో కుట్రకు తెరదీశాడన్నారు.జగన్ తన హయంలో ఒక పరిశ్రమను తీసుకురాకపోగా, పెట్టుబడుల కింద విశాఖలోని శారద పీఠానికి 15 ఎకరాలు రూ.15 లక్షలకే, వైజాగ్ లోని మధురవాడలో రూ.1,500 కోట్లు విలువ చేసే 97.30 ఎకరాల భూమిని రూ.187 కోట్ల కే రియల్ ఎస్టేట్ కంపెనీ అయిన మాజీ మంత్రి కొట్టు బ్రదర్స్ కంపెనీ బి.ఆర్.పి.ఎల్ (గతంలో కంపెనీ పేరు ఎన్.సి.సి) కి, వీరితో పాటు హెట్రో కంపెనీకి 81 ఎకరాలు రూ.20 కోట్లకే ఇచ్చినట్లు వెల్లడించారు. జగన్ కోట్ల రూపాయలు విలువ చేసే భూముల్ని అతి తక్కువ ధరకే ఇచ్చిన శారద పీఠం, రియల్ ఎస్టేట్ కంపెనీలు పెట్టుబడులు తెస్తాయా అంటూ జగన్ అండ్ బ్యాచ్ సమాధానం చెప్పాలంటూ ఎంపి కేశినేని శివనాథ్ సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావాలి..పెట్టుబడులు తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజాప్రతినిధులందరూ కృషి చేస్తుంటే, రాష్ట్రానికి రాబోయే పెట్టుబడులు వెనక్కివెళ్లిపోయే విధంగా జగన్ డ్రామాలు నడిపిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఒక దొంగ, అందుకు జగన్ ఎప్పుడు ఎదుటి వారిని దొంగగా చిత్రీకరించటానికి ప్రయత్నం చేస్తుంటాడన్నారు. ఏ విదేశీ కంపెనీ అయినా పెట్టుబడి పెట్టాలంటే ముందుగా పరిశ్రమ స్థాపించబోయే రాష్ట్ర ప్రభుత్వంతో అగ్రిమెంట్ చేసుకుంటుంది. అగ్రిమెంట్ చేసుకున్న తర్వాత ఆఫీస్ ఏర్పాటు చేసుకోవటం జరుగుతుంది.అయితే జగన్ రెడ్డి తన బ్యాచ్ తోటి పరిశ్రమలు రాకముందే ఇక్కడ ఆఫీస్ లేదనే డ్రామాలు నడిపిస్తున్నాడన్నారు. ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్న తర్వాత ఒప్పందాల ప్రకారం కంపెనీలు కార్యాలయాలు ప్రారంభిస్తాయన్నారు. అంతవరకు కమ్యూనికేషన్ పాయింట్ కోసం ఎక్కడో ఒకచోట చిన్న ఆఫీస్ పెడతారన్నారు. పరిశ్రమలు పెట్టాలంటే ముందుగా భారీ స్థాయిలో కార్యాలయాలు నిర్మించరనీ, తాత్కాలికంగా ఒక కార్యాలయం ఏర్పాటు చేసుకుంటారని తెలిపారు. అదే విధంగా ఉర్సా కంపెనీ వ్యవహరిస్తుందన్నారు.. ఈ కంపెనీ సి.ఈ.వో పి.కౌశిక్ గతంలో ఏర్పాటు చేసిన జోబాక్స్ కంపెనీ 400మిలియన్ డాలర్ల టర్నోవర్ కి చేరుకుందని, ప్రమోటర్ టి.జయశంకర్ హాల్ మార్క్ గ్రూప్ చైర్మన్. హాల్ మార్క్ గ్రూప్ కంపెనీ టర్నోవర్ 2.5 మిలియన్ డాలర్లగా వుందన్నారు. అలాగే మరో ప్రమోటర్ పి.సురేష్ ఎంటర్ ప్రెన్యూర్ గా మంచి పేరు సంపాదించుకున్నారని,. కేఆర్కే టెక్, షోహాన్ హోల్డింగ్స్, ఫస్ట్ కన్సల్టింగ్ గ్రూప్ సంస్థలను ఏర్పాటు చేసి దాదాపు 75 మిలియన్ల డాలర్ల టర్నోవర్ కు చేరుకున్నారన్నారు. కె.హరీష్ ఎంటర్ ప్రెన్యూర్ గా కోయాంట్ సోల్యూషన్స్ , హ్యూజ్ గ్రానైట్స్ వంటివి ఎన్నో కంపెనీలు ఏర్పాటు చేసి వందలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించారని తెలిపారు. .ఉర్సా కంపెనీ సీ.వోవో ఏ.సతీష్ క్లౌడ్ అండ్ ఏఐ టెక్నాలజీ నిపుణుడిగా వున్నాడన్నారు..ఉర్సా కంపెనీలోని ప్రమోటర్లకు సుమారు రూ.3,700 కోట్లపైనే నెట్ వర్త్ వుందని. అంత నెట్ వర్త్ వున్న వ్యక్తులు ఎపిలో డేటా సెంటర్ పెట్టడానికి ముందుకి వస్తే ..వీళ్లకి 99 పైసలకే స్థలం ఇచ్చామని ఎమ్మెల్యే జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ విషప్రచారం చేస్తుందని మండిపడ్డారు. దమ్ముంటే జగన్ 99 పైసలకే స్థలం కేటాయించినట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. 56 ఎకరాల్లో 100ఎమ్.డబ్యూ. డేటా సెంటర్ ను రూ.5196 కోట్ల వ్యయంతో, 3.5 ఎకరాల్లో ఐటీ స్పేస్ కార్యాలయాన్ని రూ81 కోట్లు చెల్లించి 48 నుంచి 52 నెలల్లో 5 ఫేజ్ ల్లో పూర్తి చేయాలి. డేటా సెంటర్ కు ఎకరానికి రూ.లక్షల చొప్పున, ఐటీ ఆఫీసుకు ఎకరా రూ.1 కోటి చొప్పున భూమి కేటాయించారు. ప్రభుత్వ విధివిధానాల ప్రకారం ఈ సంస్థకు భూ కేటాయింపులు జరిగాయన్నారు.విదేశాల నుంచి వచ్చి ఇక్క డ పరిశ్రమలు పెట్టాలనుకునే కంపెనీలకు ముందుగా ఇక్కడ ఆఫీస్ కూడా వుండదనే కనీస పరిజ్ఞానం మాజీ ముఖ్యమంత్రి లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే జగన్ 21 క్లౌడ్ కంపెనీలు పెట్టాడు. ఆ 21 క్లౌడ్ కంపెనీల్లో ఒక కంపెనీకి కూడా ఆఫీస్ లేదు. సిలికాన్ బిల్డర్స్, మార్వెల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఫాలోమ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, రేషన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఇన్ స్పైర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఇన్ స్పైర్ హోటల్స్, క్యాప్ స్టన్ ఇన్ ఫ్రా, ఉటోపియా ఇన్ ఫ్రా ఇలాంటి 21 సూట్ కేస్ కంపెనీలు పెట్టిన చరిత్ర జగన్ సొంతమన్నారు. ఆఫీస్ అడ్రస్ లు కూడా లేని సూట్ కేస్ కంపెనీలు పెట్టిన జగన్ రెడ్డి రాష్ట్రానికి పెట్టుబడి పెట్టడానికి వచ్చే ఎన్.ఆర్.ఐలను విమర్శించటం సిగ్గు చేటున్నారు.జగన్ కి అసలు కంపెనీ స్ట్రక్చర్ పై ఏ మాత్రం అవగాహన లేదన్నారు.ఎక్కడైనా పరిశ్రమలకు భూములు కేటాయించేటప్పుడు టెండర్ వేస్తారా. విదేశాల్లో కూడా ఎక్కడైనా పెట్టుబడిదారులకు అనుకూలమైన భూమిలిచ్చి పరిశ్రమలు తెచ్చుకుని ఉద్యోగాలు అవకాశాలు పెంచుకుంటారు. కంపెనీలకు భూమలు కేటాయించేటప్పుడు టెండర్లకి పిలవాలని జగన్ అనటం హాస్యప్పదంగా వుందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో

## నేనున్నాంటూ ఎన్.ఆర్.ఐలకు ఎంపి కేశినేని చిన్ని భరోసా




రాష్ట్రాన్ని అథోగతి పాలుజేసిన వారికి బుద్ధి చెప్పే విధంగా, ఎన్.ఆర్.ఐలు రాష్ట్రంలో పెట్టుబడలు పెట్టి పరిశ్రమలు స్థాపించి యువతకి ఉద్యోగాలు కల్పించాలని కోరారు. సూట్ కేసు కంపెనీలు పెట్టిన వ్యక్తుల మాటలు నమ్మొద్దన్నారు. జగన్ కి రాష్ట్రం అభివృద్ధి చెందటం అసలు ఇష్టం లేదన్నారు. ప్రపంచ బ్యాంక్ నుండి అమరావతికి నిధులు రాకుండా వుండేందుకు విపరీతంగా ప్రయత్నాలు చేశాడని వివరించారు. రాష్ట్రం పై, యువత పై జగన్ వైఖరి పగబట్టినట్లుగా వుందన్నారు రాష్ట్రం అభివృద్ధి సాధించాలని, యువతను వృద్ధిలోకి తీసుకురావాలనే ఆలోచన లేదని అందుకే ఇటువంటి డ్రామాలు ఆడుతున్నారన్నారు. అలాగే జగన్ రెడ్డి ఆడే డ్రామాలో భాగంగానే రోజా,గుడివాడ అమర్నాథ్, విజయవాడ మాజీ ఎంపి డ్రామాలు ఆడుతున్నారని. వీరంతా జగన్ డ్రామా కంపెనీలో డ్రామా ఆర్టిస్టులన్నారు. తనపై ఎలాంటి రాజకీయ విమర్శలు చేసినా ఊరుకుంటాను కానీ, పెట్టుబడులు పెట్టడానికి వచ్చే ఎన్.ఆర్.ఐలను భయపెట్టడానికి ప్రయత్నిస్తే సహించేది లేదన్నారు. భారీ మెజార్టీతో ఓడిపోయిన వ్యక్తుల గురించి ఆలోచించి సమయం వృద్ధా చేయదల్చుకోలేదన్నారు. రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని తనని అడ్డుగా పెట్టి రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవాలని చూడటం వారి దుర్మార్గపు ఆలోచనకు నిదర్శనం అన్నారు. నా పై విమర్శలు చేసిన వ్యక్తి సామాన్య వ్యక్తి రాజకీయాల నుంచి తప్పుకున్నవ్యక్తి ప్రజలందరికీ జగన్ అండ్ బ్యాచ్ ఆడుతున్న డ్రామాలు ఎలక్షన్ ముందే అర్థమైయ్యాయన్నారు. వారి మాటలు ఎవరు విశ్వసించటం లేదన్నారు. పులివెందుల ఎమ్మెల్యే ఏనాడు ఒక రూపాయి సాయం చేయలేదన్నారు. గత ఇరవై ఐదేళ్లుగా ఎన్.ఆర్.ఐలు రాష్ట్రాభివృద్ధిలో కృషి చేస్తున్నారు. ఇటీవల విజయవాడ వరదల సమయంలో ఎమ్మెల్యే జగన్ కోటి రూపాయల విరాళం ప్రకటించాడు.ఆ కోటి ఎవరికి ఇచ్చాడో ఇప్పటి వరకుక ఎవరికి తెలియదన్నారు. జగన్ కి టెక్నాలజీ పై ఎలాంటి అవగాహన లేదని. అలాంటి వ్యక్తి అసత్య ఆరోపణలకు అధైర్యపడకుండా ముందుకు వచ్చి పెట్టుబడులు పెట్టి రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎవరైనా ఎన్.ఆర్.ఐ ల జోలికి, పెట్టుబడి దారుల జోలికి వస్తే ఖబడ్దార్ జాగ్రత్త, నేను వారికి తోడుగా వుంటానంటూ ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. పెట్టుబడిదారులకు ఎలాంటి ఇబ్బంది కలిగించిన తస్మాత్ జాగ్రత్త వెంటపడి వెంటపడి తరిమికొడతామని హెచ్చరించారు.

# వేసవిలో నీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలి..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప(విజయ సారథి):వేసవిలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి కొరత రాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత నీటిపారుదల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. వేసవిలో తాగునీటి అవసరాలను తీర్చే ఏర్పాట్ల సన్నద్ధతపై.. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో ఉంచుకుని రానున్న రెండు నెలలు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో తాగునీటి కొరత రాకుండా ప్రత్యేక, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా కడప నగరానికి తాగునీటి అవసరాలను దృష్టిలో కొరత లేకుండా.. మైలవరం ప్రాజెక్టు ద్వారా ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట వద్ద నీటిని నిలచేసి పొదుపుగా వాడుకునే చర్యలు చేపట్టాలన్నారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఎలాంటి కొరత లేకుండా తాగునీటి సదుపాయం, అలాగే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. మే నెల నాటికి పులివెందుల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రాంతాల్లో సమృద్ధిగా తాగునీరు అందేలా.. పెండింగ్ లో ఉన్న తాగునీటి సరఫరా పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసేలా దృష్టి సారించాలన్నారు. అందుకు సంబంధించి చేపట్టాల్సిన పనులకు ఇంకా ఏవైనా అవసరం అయితే ప్రతిపాదనలను అందజేసి.. త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అధిక నీటి ఎద్దడి పరిస్థితులు లేకపోయినప్పటికీ.. ఈ వేసవిలో అన్ని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు సరిపడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలను రూపొందించాలని.. ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ, ప్రాంతాల్లో తాగునీటి అవసరాలతో పాటు రూరల్ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పులివెందుల మున్సిపాలిటీకి తాగునీరందించే పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు, ఏపీఎస్పీడిసిఎల్, ఆర్ డబ్ల్యుఎస్, పబ్లిక్ హెల్త్, ఆర్ అండ్ బి, మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఫలాలు పొందాలంటే తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి

### ప్రతి ఒక్కరు ఈకేవైసీ చేయించుకోవాలి



ఈ నెల 30వ తేదీతో ఈకేవైసీ గడువు ముగుస్తుంది. నందిగామ నియోజకవర్గం మొత్తం మీద 15,977 మంది ఇంకా ఈకేవైసీ చేయించుకోవాలి.– ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ ముఖ్య ఉద్దేశం – ఏపీ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్యఎన్టీఆర్ జిల్లా/ నందిగామ(విజయ సారథి):ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య తెలిపారు. శుక్రవారం నాడు నందిగామ పట్టణం కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారి కార్యాలయంలో నందిగామ మండలం మరియు పట్టణము ప్రజాదర్బార్ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు వినతులు అందజేశారు. తాగునీటి సమస్యలు,రెవెన్యూ, గృహ నిర్మాణాలు,కరెంటు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఎక్కడికక్కడ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పని చేస్తుందని అలానే ప్రజాక్షేత్రంలో ఎక్కడ సమస్యలు తలెత్తిన వాటిని పరిష్కరించే దిశగా ప్రజల వద్దకే కూటమి ప్రభుత్వం నేరుగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని అధికారులకు ఆదేశాలు జారీచేసి పరిష్కరించే దిశగా పనిచేయుట కొరకే ప్రతి శుక్రవారం మండల కేంద్రాలలో ప్రజా ప్రతినిధులు ప్రజల వద్దకే వచ్చి ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజా దర్బార్ నందు వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈనెల 30వ తారీకుతో ఈకేవైసీ గడువు పూర్తవుతుందని ప్రజలకు ప్రభుత్వం నుంచి ఏదైనా సంక్షేమ ఫలాలు రావాలంటే తప్పనిసరిగా తెల్ల రేషన్ కార్డు ఈకేవైసీ పూర్తి చేసుకుని ఉండాలని, నియోజకవర్గంలో ఇంకా 15,977 మంది ఇంకా ఈకేవైసీ చేయించుకోవాలని తక్షణమే అధికారులు ప్రజలను వివేకవంతులను చేసి ఈనెల 30వ తారీకు లోగా ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు సూచన చేయటం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రజలు, కూటమి నేతలు అధికారులుతదితరులు పాల్గొన్నారు.

# వేసవి ఎండల తీవ్రత రీత్యా చలివేంద్రం ఏర్పాటు

### ఆర్డీఓ తిరుపతి రామ్మోహన్.

తిరుపతి(విజయ సారథి):ఆర్డీఓ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మరియు కార్యాలయ మార్గం గుండా ప్రయాణించే వాహనదారులకు, పాదచారుల సౌకర్యార్థం వేసవి ఎండల తీవ్రత రీత్యా నేటి శుక్రవారం ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణం వెలుపల చలివేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందని తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.తిరుపతి రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తాసిల్దారులు కూడా తమ కార్యాలయాలకు వివిధ సేవల నిమిత్తం వచ్చే ప్రజలకు తమ కార్యాలయాల పరిధిలో ఈ చలివేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీవో కార్యాలయ డివిజనల్ పాలనాధికారిణి ఝాన్సీ లక్ష్మి , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి

### అన్ని బస్టాండ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు త్రాగునీరు అందించాలి

### :జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

అనంతపురం(విజయసారథి):రోడ్డు భద్రతపై విస్తృతమైన అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్డు భద్రతా సమావేశాన్ని, ఎన్సిఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్, ఔఆూఖీఆ) జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతా కోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని బ్లాక్ స్పాట్లలో పోలీస్ శాఖ కోరుకున్న విధంగా ప్రమాదాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు జాగ్రత్తగా అమర్చాలన్నారు. ఆయా చోట్ల సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు భద్రత కింద ఆటోలు, వాహనాలు ఓవర్ లోడింగ్ తో వెళ్లకుండా అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించాలన్నారు. అన్ని బస్టాండ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు త్రాగునీరు అందించాలని ఆర్టీసీ ఆర్ఎంను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతంలో ప్రతి గ్రామంలోనూ పట్టణ ప్రాంతాలలో ప్రతి వార్డులలో చలివేంద్రియాలను ఏర్పాటు చేయాలన్నారు. వేసవిలో పిల్లల పట్ల జాగ్రత్తలు వహిస్తూ వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలనీ డీఈఓ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై అవసరమైన అవగాహన కల్పించడం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.అండ్ బి ఎస్ఈ రాజగోపాల్, డిటిసి వీర్రాజు, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డీఎస్పీలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ ఆధ్వర్యంలో మానవహార నిరసన




కర్నూలు(విజయ సారథి):భారతదేశ ప్రజల ఐక్యత దేశాభివృద్ధి చూసి ఓర్వలేక పాకిస్తాన్ ఉగ్రవాదులు పహల్గాంలో పర్యాటకులపై దాడికి పాల్పడ్డారని జనసేన నాయకులు అన్నారు. జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబు సూచన మేరకు శుక్రవారం కర్నూల్ నగరంలోని రాజ్ విహార్ కూడలిలోని పహల్గాం లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ మానవహారం నిర్వహించారు. ఉగ్రవాదం నశించాలి, దోషులను శిక్షించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అన్ని మతాల వారు కొలువైన ప్రాంతం భారతదేశమని ఏ మతమో తెలుసుకొని అమాయకులైన పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ దుర్ఘటనను పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా అందరూ ఖండించాలని కోరారు. తీవ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు సరైన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉ ందన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ల మంజునాథ్, జనసేన ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ రేఖ గౌడ్, కోడుమూరు నియోజకవర్గ నాయకులు సంధ్య విక్రమ్ కుమార్, బి సుధాకర్ యేసేపోగు బజారి, కటిక షబ్బీర్, అనిత శ్రీ, గోవిందు, శాలు భాష తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా, సైబర్ క్రైమ్ ద్వారా జరుగుతున్న నేరాలపై చేరువా వాహనం ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు

.విజయవాడ(విజయ సారథి ప్రతినిధి సిరివెళ్ల నాగరాజు):సమాజంలో వివిధ రకాల నేరాలు జరుగుతూ ఉంటాయి, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మరియు యువతకు సోషల్ మీడియా మరియు సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి అవగాహన కల్పించడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ అధికారులు మరియు ×"చేరువ" నేర నియంత్రణ అవగాహన వాహనం ద్వారా ప్రజలకు సోషల్ మీడియా మరియు సైబర్ క్రైమ్ ద్వారా జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.ఈ నేపథ్యంలో ఈనెల 24 తేదీన కృష్ణ లంక పోలీస్ స్టేషన్ పరిదిలోని సత్యం హోటల్ సెంటర్ ఏరియాలో మరియు పాత పోస్ట్ ఆఫీసు రోడ్డు, పద్మావతి ఘాట్ ఏరియా లో గల ప్రజలకు, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది చేరువ వాహనం ద్వారా పైన తెలిపిన వాటితో పాటు చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాల గురించి మరియు సోషల్ మీడియా ద్వారా మరియు సైబర్ నేరాలు ఏవిధంగా జరుగుతున్నాయి మరియు తీసుకునే జాగ్రత్తలు గురుంచి, డైయల్ 112 గురించి, చిన్న చిన్న వీడియోల రూపంలో ఎల్ఈడి స్క్రీన్ పై ప్రదర్శించి అవగాహన కల్పించడం జరిగినది.

## అన్నార్తులకు ఆత్మీయత పంచే అన్నా క్యాంటీన్

**నిర్వహణపరంగా లోటుపాట్లు లేకుండా నిరంతర పర్యవేక్షణ**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.**

విజయవాడ(విజయసారథి ప్రతినిధి, సిరివెళ్ల నాగరాజు):పేదలకు కడుపు నిండా భోజనం పెడుతూ అన్నార్తుల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్లలో నిర్వహణ పరంగా లోటుపాట్లు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని సింగ్‌నగర్ అన్నా క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార పట్టిక, టోకెన్ కౌంటర్, ఆహార పదార్థాలను వడ్డిస్తున్న స్థలం, డైనింగ్ ఏరియాతో పాటు పరిశుభ్రమైన స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాట్లు, చేతులు శుభ్రం చేసుకునేందుకు చేసిన ఏర్పాట్లు, మరుగుదొడ్లు తదితరాలను కూడా పరిశీలించారు. క్యూలైన్లో నిల్చొని స్వయంగా రూ. 5 టోకెన్‌ను కొనుగోలు చేసి అల్పాహారాన్ని రుచి చూశారు. అల్పాహార నాణ్యత ఎలా ఉందో అక్కడికి వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. ఆహారం తిన్నాక క్యాంటీన్‌లో కల్పించిన సౌకర్యాలు, ఆహార శుచి, రుచి ఎలా ఉందో లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలను తీసుకునే ప్రక్రియను పరిశీలించడంతో పాటు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి స్వయంగా అభిప్రాయం తెలియజేశారు. క్యాంటీన్‌లో ప్రతిరోజూ పారిశుద్ధ్యం, పరిశుభ్రత ఎలా ఉంది? అహారం నాణ్యత ఎలా ఉంది? సరైన సమయానికే క్యాంటీన్ తెరుస్తున్నారా? వంటి వివరాలు పొందుపరచాలని, దీనివల్ల మరింత మెరుగ్గా సేవలందించేందుకు వీలవుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతావరణంలో పేదలు భోజనం చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టడం ద్వారా ఎంతో సంతృప్తి సొంతమవుతుందని.. ప్రభుత్వ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో సేవలందించాలని సూచించారు. పటిష్ట పర్యవేక్షణతో అన్నా క్యాంటీన్ల ద్వారా పూర్తిస్థాయిలో సంతృప్తికరమైన సేవలు అందించేలా చూస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

**:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**మత్తు పదార్థాల వినియోగం, గంజాయి సాగు, అమ్మకం చేస్తే కఠిన చర్యలు తప్పవు:ఎస్పీ విక్రాంత్ పాటిల్.**




కర్నూలు(విజయ సారథి):జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నార్కోటిక్స్ కో ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం, నియంత్రణ చర్యలపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీ ల్లో విస్తృత ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు..గంజాయి మొక్కలు తినిపిస్తే ఎద్దులకు బలం వస్తుందని పొలాల్లో సాగు చేస్తున్నట్లు తెలిసిందని ఎస్పీ తెలుపగా, విలేజ్ అగ్రికల్చర్ అధికారులు, హార్టికల్చర్ అధికారులతో పొలాల్లో గంజాయి సాగుపై వెతికించాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు..అలాగే అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి, గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ముఖ్యంగా అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉండే గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.. వచ్చే విద్యా సంవత్సరం నుండి మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి పాఠశాలల్లో వ్యాస రచన, వకృత్వ పోటీలు, ర్యాలీలు, ప్రతిజ్ఞ ల ద్వారా విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు..బస్సులు,వాహనాల ద్వారా మత్తు పదార్థాల రవాణాను పూర్తిగా అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రవాణా, ఆర్టీసీ అధికారులను ఆదేశించారు..డ్రగ్ అడిక్షన్ సెంటర్ లు పనిచేస్తున్నాయా అని కలెక్టర్, ఎస్పీ వైద్య శాఖ అధికారులతో ఆరా తీశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం, గంజాయి సాగు, అమ్మకం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎద్దులకు తినిపిస్తే బలమని మిరప పంట మధ్యలో గంజాయి సాగు చేస్తున్నారని తెలిసిందని, వ్యవసాయ శాఖ అధికారులు గంజాయి సాగు చట్టపరంగా నేరం అనే విషయం పూర్తిగా అర్థమయ్యేలా రైతులకు అవగాహన కల్పించాలని ఎస్పీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి సూచించారు.. కర్నూలు ఆదోని ఎమ్మిగనూరు పట్టణ ప్రాంతాల శివార్లలో ముళ్ళ పొదలు, పాడుపడిన భవనాలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, చీకటి లేకుండా వీధిలైట్లు వేయించాలని ఎస్పీ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. కర్నూలు నగరానికి సంబంధించి ప్రధానంగా హంద్రీ నది చుట్టూ ఉన్న ముళ్ళ పొదలు తొలగించాలని ఎస్పీ సూచించారు..విద్యా సంవత్సరం మొదలు కాగానే విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని డీఈవో ను ఆదేశించారు.. పోలీస్ శాఖ తో పాటు ఇతర శాఖల అధికారులు 11 మందితో ఒక కమిటీ ఏర్పాటు చేసి, మాదకద్రవ్యాల నియంత్రణకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో నాసర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డిటీసీ శాంత కుమారి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ కుమార్, డిఎంహెచ్వో శాంతి కళ, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించాలి

**జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు(విజయ సారథి):పారిశ్రామికవేత్తలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎల్డిఎం ను ఆదేశించారు..శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులకు అనుమతులకు త్వరితగతిన మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కింద జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం అభినందనీయమన్నారు.. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద వచ్చిన దరఖాస్తులకు సంబంధించి రుణాల మంజూరు వివరాలను రాష్ట్ర స్థాయి నుండి ఎప్పటికప్పుడు తెప్పించుకోవాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జిఎం, ఎల్డిఎం ను ఆదేశించారు... ఉల్లి, మిల్లెట్స్ కు సంబంధించి ప్రాసెసింగ్ యూనిట్లు, ఇతర పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలను గుర్తించి పరిశ్రమలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు.. ఈ అంశం పై ప్రత్యేక సమావేశం నిర్వహించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జిఎం ను ఆదేశించారు.. . జిల్లాలో ఉల్లి, మిల్లెట్స్ కు సంబంధించి ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు ఆసక్తి ఉన్న వారు ముందుకు రావాలని పత్రికా ప్రకటన ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు... పరిశ్రమల శాఖ జిఎం, ఎల్డిఎం లు సమన్వయం తో పనిచేసి జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు...ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ కి నీటి సరఫరా పైపు లైన్ నిర్మాణపు పనులు ఎంత వరకు వచ్చాయని ఏపీఐఐసీ జడ్ఎం ను అడిగి తెలుసుకున్నారు.. 67 శాతం పూర్తి అయ్యాయని జడ్ఎం కలెక్టర్ కు వివరించారు..మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు...కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధికి సంబంధించి సంబంధిత అధికారులు సమావేశం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు..రూ.1.08 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదంపరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 24 క్లెయిమ్ లకు రూ.1.08 కోట్లకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద 5 క్లెయిమ్స్ కు సంబంధించి రూ. 36,29,038/-, విద్యుత్ ఖర్చు రీయింబర్స్‌మెంట్ క్రింద 9 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.38,76,577/-, వడ్డీ రాయితీ రీయింబర్స్‌మెంట్ క్రింద 10 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.33,05,956/- లు పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. కేటగిరీల వారీగా జనరల్ క్రింద 6, ఎస్సీ క్రింద 18 మొత్తంగా 24 మందికి ప్రోత్సాహకాలు మంజూరు చేశామని కలెక్టర్ వివరించారు.సమావేశంలో పరిశ్రమల శాఖ ఇన్చార్జి జిఎం అరుణ, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి , ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజా మహేంద్రనాథ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామచంద్ర రావు, వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళికకు నివేదికలు ఇవ్వండి

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



నంద్యాల(విజయ సారథి):ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కలిగే నష్టాలను నివారించడానికి వ్యూహాత్మక ప్రణాళిక సిద్ధం చేసేందుకు నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక - నివారణ ముందస్తు జాగ్రత్త చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో విపత్తు వైపరీత్యాలు సంభవించినప్పుడు కలిగే నష్టాలను నివారించడానికి జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక ఏర్పాటుకు సంబంధిత శాఖలు నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.గత సమావేశంలో ప్రకృతి వైపరీత్యాలు, భారీ వర్షాలు, వరదలు తదితర విపత్తుల నుండి సంరక్షించుకునేందుకు తీసుకోవాల్సిన అంశాలపై యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ఎప్పటికపుడు సంబంధిత అధికారులు అందజేయాలన్నారు. బదిలీ అయిన అధికారులు, ఫోన్ నెంబర్లు కూడా ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. గతంలో ఉమ్మడి జిల్లాగా ఉన్న సమయంలో 2007, 2009 సంవత్సరాలలో చామకలువకు వరదలు సంభవించి నంద్యాల పట్టణం సాధారణ స్థితికి రావడం 15-20 రోజుల సమయం పట్టిందని, ప్రస్తుత పరిస్థితుల్లో అలాంటి ప్రకృతి వైపరీత్యాలు వస్తే వాటిని నివారణకు పకడ్బందీ చర్యల నివారణకు నివేదికలు ఇవ్వాలన్నారు. ఇటీవల కురిసిన వడగండ్ల వర్షాల వల్ల చేతికొచ్చిన పంటకు నష్టం వాటిల్లడం, కుందేరు, బుగ్గవంక, పాలేరు, గాలేరు, మద్దిలేరు, సప్పిటి వాగులు కుందునదిలో కలవడం తదితర అంశాలపై దృష్టి సారించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో 21 వాగులు 54 గ్రామాల రహదారులకు అనుసంధానమై ఉన్నాయని వాటి పటిష్టతకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఆర్బిసి, తెలుగు గంగ, కెసి కెనాల్ తదితర సాగునీటి కాలువలపై సరైన ట్రాక్ ఏర్పాటుతో పాటు వాగుల బండ్ పటిష్టతపై ఇరిగేషన్ అధికారులు నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్టులలోని మెకానికల్ గేట్స్ ఎప్పటికపుడు తనిఖీ చేయాలన్నారు. రహదారులకు మధ్యలో ఉన్న వాగులపై ఆర్ అండ్ బి సంబంధించి 57, పంచాయతీరాజ్ సంబంధించి 30 కాజ్ వే లు వున్నాయని వాటిని పరిశీలించి పటిష్టతకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 80 ఆటోమేటెడ్ వాతావరణ కేంద్రాలపై ఎప్పటికపుడు తనిఖీ చేసి పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సిపిఓ ను కలెక్టర్ ఆదేశించారు. హార్టికల్చర్ కు సంబంధించి బండ్ ప్లాంటేషన్ పై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. మత్స్య శాఖకు సంబంధించి 130ఎంఐ ట్యాంకుల్లో ఫిషింగ్ చేస్తున్నారని సదరు ఎంఐ ట్యాంకులకు ఉపాధి హామీ క్రింద వాటిని బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా సంగమేశ్వరం నుండి తెలంగాణ వైపు బోట్ల ద్వారా ప్రజా రవాణా జరుగుతుందని వాటికి సంబంధిత శాఖల నుండి అనుమతి ఉండేలా చూడాలన్నారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి నిర్మిస్తున్న నీటి తొట్లను నాణ్యతతో నిర్మించాలని అందులో నిత్యం పశువులకు నీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అదే విధంగా గోగ్రాసము అందుబాటులో ఉంచుకోవాలన్నారు.విద్యుత్ కు సంబంధించి హెవీ గేజ్ వచ్చినప్పుడు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్వబ్ల్యూఎస్ కు సంబంధించి చిన్న నీటి సమస్య కూడా తలెత్తకుండా సరైనా సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో త్రాగు నీటి ఇబ్బంది లేకుండా ఆర్డీఓలు చర్యలు తీసుకోవాలన్నారు. ట్యాంకులు కూడా ఎప్పటికపుడు పూర్తి స్థాయిలో నింపుకుంటూ, క్లీనింగ్ కూడా తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు డిడిఎఫ్ కన్సల్టెన్సీ ప్రైవేటు లిమిటెడ్ వారిచే డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ తయారీ చేసి ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ మేరకు జిల్లాలో విపత్తు నిర్వహణ ప్రణాళిక తయారీకి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ సంబందించిన అధికారులను సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో చర్చించిన అంశాలు మండల స్థాయిలో తెలిసేలా చర్యలు తీసుకోవాలని డివిల్డిలు, డిఆర్డిఎ పిడిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 27,203 మట్టి ఇళ్లు ఉన్నాయని వర్షాల వల్ల కూలిపోయే ప్రమాదం ఉంటుందని అందులో ఎక్కువ శాతం బనగానపల్లెలో 6 వేల వరకు మట్టి ఇళ్లు ఉన్నాయని, అందులో ఉన్న వారికి అర్హత మేరకు ఇళ్లు నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com